మనసులో మాట
KANCHARLA నిజమే మా ఇజం.. అదే మా జర్నలిజం.. సంచలన తెలుగు దిన పత్రిక
ఉత్తరాంధ్ర
విశాఖపట్నం | విజయనగరం | అనకాపల్లి
శ్రీకాకుళం | అల్లూరి జిల్లా (పాడేరు) | పార్వతీపురం
శనివారం 30 మే 2026 పేజీలు 16

## మానవత్వాన్ని చాటుకున్న కలెక్టర్



**విజయనగరం, మే 29 (మనసులో మాట) :**

విజయనగరం జిల్లా సంతకవిటి మండలం జావాం గ్రామానికి చెందిన దివ్యాంగుడు సూర్యనారాయణ తనకు వికలాంగుల పింఛన్‌ను రూ.6 వేలుగా మంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి మానవత్వాన్ని చాటుతూ ప్రత్యేకంగా స్పందించారు. ఫిర్యాదు దారుడు నేలపై కూర్చొని తన సమస్యను వివరిస్తుండటాన్ని గమనించిన కలెక్టర్, తన కుర్చీని వదిలి ఆయన పక్కనే నేలపై కూర్చొని వినతిని స్వీకరించారు. సూర్యనారాయణ




## గిరిజన ప్రాంతాల్లో వైద్య సేవల బలోపేతమే

# ప్రభుత్వ లక్ష్యం

**రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్**

**పాడేరు రూరల్, మే 29 , మనసులో మాట:**

మారుమూల గిరిజన ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం పాడేరు ప్రభుత్వ కళాశాల సమావేశ మందిరంలో జిల్లా అధికార యంత్రాంగం, వైద్య సిబ్బందితో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గతంతో పోలిస్తే రాష్ట్రంలో వైద్య సేవలు గణనీయంగా మెరుగయ్యాయని తెలిపారు. నెలకు 1.5 లక్షల మంది రోగులు ప్రభుత్వ ఆసుపత్రులకు వస్తుండగా, ప్రస్తుతం ఆ సంఖ్య 2.5 లక్షలకు పెరిగిందన్నారు. గతంలో నెలకు 600 మందిని విశాఖపట్నానికి రిఫర్ చేయాల్సి వచ్చేదని, ప్రస్తుతం ఆ సంఖ్య 250కి తగ్గడం ప్రభుత్వ వైద్య సేవల పురోగతికి నిదర్శనమన్నారు. భవిష్యత్తులో ఒక్క రోగి కూడా బయటకు

..మిగతా 2లో




## ఆదివాసులకు మతం ప్రాతిపదిన రిజర్వేషన్ ను వ్యతిరేకించండి

- ఆదివాసుల సాంప్రదాయాల హక్కుకుల పై కేంద్ర ప్రభుత్వ వైఖరి సరికాదు
- చంద్రబాబు నాయుడు ఎన్నికల అమలులో చిత్తశుద్ధి లేదు
- ఆదివాసీ అధికార్ రాష్ట్రీయ మంచ్ జాతీయ వైస్ చైర్మన్ మాజీ ఎంపీ మీడియం బాబూరావు

**అరకులోయ, మే 29 మనసులో మాట):**

భారతదేశంలోని ఆదివాసులకు మతం ప్రాతిపదికన రిజర్వేషన్ పై కేంద్ర ప్రభుత్వ వైఖరి సరికాదని ఆదివాసి అధికార రాష్ట్రీయ మంచ్ జాతీయ వైస్ చైర్మన్ మాజీ ఎంపీ మీడియం బాబురావు అన్నారు. అరకు లోయలు నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఇండియన్ బాబురావు మాట్లాడుతూ భారతదేశంలో ఆదివాసి గిరిజన ప్రజలు

..మిగతా 2లో



## చిన్న తిరుపతి తలుపులు తెరవనివ్వని దుష్టశక్తులు? బండారం బయటపెడతాం!

- 7 నెలలుగా గోవిందుడికి నిర్బంధం.. వెనుక ఉన్న హస్తం ఎవరిది?
- 93 ఏళ్ల ధర్మకర్త ముకుంద పండాకు మానసిక వేదన కు కారణం ఎవరు? - దువ్వాడ శ్రీధర్ బాబా

2




2

## 22ఎ నిషేధిత భూములపై తప్పుడు రైత్వారీ పట్టాలు..!



## ట్రెండ్ సెట్ చేసిన మహానాడు–2026

- టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు

2

మనసులోమాట KANCHARLA నిజమే మా ఇజం.. అదే మా జర్నలిజం.. సంచలన తెలుగు దిన పత్రిక

# ట్రెండ్ సెట్ చేసిన మహానాడు–2026

గాజువాక(మనసులోమాట )మే 29



మహానాడు2026 ఘన విజయంపై హర్షం వ్యక్తం చేసిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు... ఈ మహానాడు గిన్నిస్ రికార్డు స్థాయిలో విజయవంతం అవుతుందని తాను ముందుగానే చెప్పానని, అయితే తన అంచనాలకు మించి కార్యకర్తలు చరిత్ర సృష్టించారని పేర్కొన్నారు. ఇది కేవలం ఒక రాజకీయ సమావేశం కాదని... తెలుగుదేశం పార్టీ కార్యకర్తల అంకితభావం, క్రమశిక్షణ, సాంకేతికత పట్ల ఉన్న అవగాహన, పార్టీపై ఉన్న ప్రేమకు ప్రతీకగా నిలిచిందన్నారు.
దేశ రాజకీయ చరిత్రలోనే ఒక ప్రాంతీయ పార్టీ నిర్వహించిన అతిపెద్ద డిజిటల్ రాజకీయ మహాసభగా మహానాడు2026 నిలిచిందని పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు. 1,875 క్లస్టర్లు, 12 దేశాల నుంచి వేలాది మంది నాయకులు, కార్యకర్తలు పాల్గొనగా... 24.50 లక్షల మంది వర్చువల్‌గా భాగస్వామ్యం కావడం ద్వారా మహానాడు సరికొత్త రికార్డులు సృష్టించిందన్నారు. పొదుపు చర్యల్లో భాగంగా హైబ్రిడ్ విధానంలో నిర్వహించిన ఈ మహానాడు ప్రపంచ రాజకీయ పార్టీలకు సైతం ఆదర్శంగా నిలిచిందని తెలిపారు.

**కార్యకర్తలే తెలుగుదేశం అసలైన బలం**

1982లో పార్టీ ఆవిర్భావం నుంచి నేటి వరకు తెలుగుదేశం పార్టీని మోసింది, మోస్తోంది, భవిష్యత్తులో మోయబోయేది కార్యకర్తలేనని పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు. దేశంలో ఏ రాజకీయ పార్టీకి లేని విధంగా సిద్ధాంతం కోసం, జెండా కోసం, నాయకత్వం కోసం ప్రాణాలు సైతం అర్పించే కార్యకర్తల సైన్యం తెలుగుదేశం పార్టీ సొంతమని కొనియాడారు.గత ఐదేళ్ల వైసీపీ అరాచక పాలనలో వేధింపులు, అక్రమ కేసులు, ఆర్థిక నష్టాలు ఎదురైనా పార్టీ జెండాను వదలకుండా నిలిచిన ప్రతి కార్యకర్తకు పాదాభివందనం చేస్తున్నామని అన్నారు. మెడపై కత్తి పెట్టినా "జై తెలుగుదేశం" అని ప్రాణత్యాగం చేసిన కార్యకర్తల త్యాగాల పునాదులపైనే ఈ పార్టీ నిలిచిందన్నారు.

**కార్యకర్తే అధినేత... చంద్రబాబు ఆచరణలో చూపిన నాయకత్వం**

పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు మరోసారి "కార్యకర్తే అధినేత" అన్న నినాదాన్ని ఆచరణలో చూపించారని పల్లా తెలిపారు.కార్యకర్తల సంక్షేమం కోసం రూ.160 కోట్లకు పైగా ఖర్చు చేయడం, వారి కుటుంబాల విద్య, నైపుణ్యాభివృద్ధి, సాధికారత కోసం ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేయడం చంద్రబాబు నాయకత్వ ప్రత్యేకత అని పేర్కొన్నారు.

# గిరిజన ప్రాంతాల్లో వైద్య సేవల బలోపేతమే ప్రభుత్వ లక్ష్యం





(మొదటి పేజీ తరువాయి)

వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికంగానే అత్యుత్తమ వైద్యం అందించేలా చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా ప్రజల వైద్య ఖర్చులు తగ్గాయని, ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయడం ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. 2014లో దేశంలో 387 మెడికల్ కాలేజీలు ఉండగా ప్రస్తుతం 708కి పెరిగాయని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా 26 ఎయిమ్స్ సంస్థలు అందుబాటులోకి వచ్చాయని చెప్పారు.పాడేరు మెడికల్ కళాశాలలో ప్రస్తుతం 50 ఎంబీబీఎస్ సీట్లు ఉండగా, ఈ ఏడాది వాటిని 100కు పెంచుతున్నామని తెలిపారు. దీంతో మొత్తం విద్యార్థుల సంఖ్య 200కు చేరుకుంటుందన్నారు. రాష్ట్రంలో ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డుల సృష్టిలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే మొదటి స్థానంలో ఉందని, దాదాపు 4.96 కోట్ల ఆభా ఐడీలు నమోదయ్యాయని వెల్లడించారు. గిరిజన ప్రాంతాల్లో అనీమియా, సికిల్ సెల్ అనీమియా, క్యాన్సర్ వంటి వ్యాధుల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. విశాఖ కేజీహెచ్‌లో రూ.6 కోట్లతో సికిల్ సెల్ అనీమియా పరిశోధన కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో క్యాన్సర్ మరణాల రేటు తగ్గించేందుకు ఉచిత స్క్రీనింగ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వెల్లడించారు.

# ఆదివాసులకు మతం ప్రాతిపదిన రిజర్వేషన్ ను వ్యతిరేకించండి

(మొదటి పేజీ తరువాయి)

అనాది కాలం నుంచి నివసిస్తున్న ఈ తెగలు తమ సొంత ఆలోచనలు సాంప్రదాయాలు మత విశ్వాసాలతో పాటు ముఖ్యంగా ప్రకృతి హారాధతులుగా జీవిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. 1961 జనాభా తర్వాత వచ్చిన అన్ని జనాభా గణనలలోను ఆదివాసులను బలవంతంగా హిందువులుగా నమోదు చేయడం పూర్తిగా సరికాదని అందువల్ల రాబోయే 2027 జనాభా లెక్కల్లో ఆదివాసులం దరికీ షెడ్యూల్ తెగ (ఎస్టీ) కోలంలోనే నమోదు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని హిందువు లేదా ఇతరులు కాలంలో వారిని చేర్చడాన్ని మా పార్టీతీవ్రంగావ్యతిరేకిస్తుందన్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలు ఆదివాసులు హత్యకి లేదా మసీదుకు వెళ్తే ఎస్టీ హోదా కోల్పోతారని వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాన్నారు. కేంద్ర ప్రభుత్వ వైఖరి పూర్తిగా రాజ్యాంగ విరుద్ధం మరియు అమానుష మని ఎస్టీ రిజర్వేషన్ మతం ఆధారంగా చట్టంలో ఇవ్వబడలేదని ఇది కేవలం తెగ మరియు ఐదవ షెడ్యూల్ షెడ్యూల్ ప్రాంతాల ఆధారంగా రాజ్యాంగంలో ఇచ్చిన హక్కు రాజ్యాంగ ఆర్టికల్ 25 ప్రకారం ప్రతి పౌరుడు కి మత స్వేచ్ఛ ఉందని దాన్ని రిజర్వేషన్ తో ముందు పెట్టడం పూర్తిగా తప్పన్నారు.

# చిన్న తిరుపతి తలుపులు తెరవనివ్వని దుష్టశక్తులు? బండారం బయట పెడతాం!




పలాస మే 29 మనసులో మాట.

కాశీబుగ్గ భక్తజన హృదయాలలో కొలువైన "చిన్న తిరుపతి" ఆలయాన్ని 7 నెలలుగా తెరవనివ్వకుండా అడ్డుకుంటున్న దుష్టశక్తులు ఎవరో త్వరలో బట్టబయలు చేస్తామని ఆధ్యాత్మికవేత్త, వైఎస్ఆర్‌సిపి సీనియర్ నేత దువ్వాడ శ్రీధర్ బాబా సంచలన హెచ్చరికలు జారీ చేశారు. శుక్రవారం పలాసలోని తన నివాసంలో మీడియాతో ఆయన మాట్లాడుతూ, పాలకుల తీరుపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.
నిత్యం వేలాది మంది భక్తులు సందర్శించే కాశీబుగ్గ చిన్న తిరుపతిలో పవిత్ర రోజున జరిగిన అవాంఛనీయ ఘటనను అడ్డుపెట్టుకుని, 7 నెలలుగా దేవాలయ ద్వారాలు తెరవనివ్వకుండా కొన్ని దుష్టశక్తులు కుట్ర పన్నుతున్నాయని శ్రీధర్ బాబా ఆరోపించారు. "గోవిందుడి గుడికి తాళం వేసిన పాపం ఊరికే పోదు.. వేసినోడి ఇంటికే తాళం పడుతుంది. దుష్టశక్తులు ఎన్ని రోజులు దేవుణ్ని బందీ చేస్తారు? భక్తుల శాపం తగిలే రోజు దగ్గర్లోనే ఉంది" అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.
93 ఏళ్ల వయసులో ఎవరి వద్ద ఒక్క రూపాయి కూడా ఆశించకుండా, తన సొంత భూమిని, జీవితకాల కష్టార్జితాన్ని ధారపోసి తిరుమల తరహాలో ఈ అద్భుత ఆలయాన్ని నిర్మించిన మహోన్నత వ్యక్తి, ఆలయ ధర్మకర్త శ్రీ ముకుంద పండా నేడు ఆ త్యాగమూర్తిని కొన్ని శక్తులు కావాలనే మానసిక వేదనకు గురిచేస్తున్నాయని శ్రీధర్ బాబా ఆవేదనతో తెలిపారు. "93 ఏళ్ల ముసలాయనను మానసికంగా హింసించి, కన్నీరు పెట్టిస్తారా? తాను కట్టించిన గుడిలోకి వెళ్లలేక, స్వామివారిని దర్శించుకోలేక ఆయన పడుతున్న బాధ వర్ణనాతీతం.

# 22ఎ నిషేధిత భూములపై తప్పడు రైత్వారీ పట్టాలు..!

విశాఖపట్నం, మనసులోమాట, మే 29:





పెందుర్తి మండలం, పెందుర్తి గ్రామ పరిధిలోని దగ్గువానిపాలెం, రాడివారి కల్లాలు సర్వే నంబర్ 107/11లో గల 8.08 ఎకరాల ప్రభుత్వ భూముల దురాక్రమణకు సాగిస్తున్న గండి బాబ్జి చేస్తున్న చట్ట విరుద్ధ చర్యలను నిరోధించాలని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పెందుర్తి ఎమ్మార్వో కార్యాలయం ముందు ప్రజా సంఘాలు శుక్రవారం ఆందోళన చేపట్టాయి. ధర్నాలో ప్రజా సంఘాల నేతలు మాట్లాడుతూ పై భూముల దురాక్రమణను నిరోధించాలని, అదే భూమిపై ఇళ్లు కట్టుకొని నివసిస్తున్న అర్హులైన 21 పేద కుటుంబాలకు ఇళ్లపట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. మిగిలిన భూమిని కూటమి ప్రభుత్వ హామీ ప్రకారం పేదల ఇళ్ల స్థలాలకు కేటాయించాలని కోరారు. పెందుర్తి, రాడివారి కల్లాలకు చెందిన సర్వే నెంబర్ 107/11లోని భూమి ప్రభుత్వ భూమిగా ప్రభుత్వ విచారణ ద్వారా గుర్తించారని తెలిపారు. సదరు భూమిపై తమకు హక్కులు ఉన్నట్లుగా గండి బాబ్జి, ఎంవివి బిల్డర్స్, అప్పలనాయుడు తదితరులు గత కొన్ని ఏళ్లుగా వ్యాజ్యాలు నడిపినా, వారికి అనుకూలంగా రిపోర్టు రాలేదన్నారు. అదే సందర్భంలో అనేక దఫాలుగా దురాక్రమించడానికి వారంతా ప్రయత్నించారని ఆరోపించారు. నేడు మరల గండి బాబ్జి తదితరులు, 19052026 నుండి సర్వే నంబర్ 107/11లో గల ప్రభుత్వ భూమిని దురాక్రమించడానికి ట్రాక్టర్లను, బుల్డోజర్లను ఉపయోగించి పెద్ద ఎత్తున ఆ భూమిని చదును చేసి రేకులతో ఫెన్సింగ్ ఏర్పాటు చేస్తున్నారని ఆరోపించారు. సదరు విషయాలపై స్థానిక పెందుర్తి తహశీల్దార్‌కు, ఆర్డీఓకు కలెక్టర్కు రాతపూర్వక ఫిర్యాదులు ఇవ్వడం జరిగిందన్నారు. అయినా గండి బాబ్జి దురాక్రమణ చర్యలు ఆపలేదని ఆరోపించారు.

మనసులో మాట

# సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలి




- అధికారులపై మంత్రి కొండపల్లి ఆగ్రహం

**బొండపల్లి/గజపతినగరం, మే 29 (మనసులో మాట) :**

సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని, తాత్సారం చేయరాదని అధికారులపై మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బొండపల్లి మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిలా అధికారులు ఉండాలన్నారు. ప్రజా దర్బార్లో 54 అర్జీలు అందాయని, ముఖ్యంగా విద్యుత్ లోవోల్టేజ్ సమస్య పరిష్కరించాలని వివిధ గ్రామాల ప్రజలు, రైతులు అర్జీలు ఇచ్చారన్నారు. దీనిపై మంత్రి స్పందించి ఇప్పటికే లో వోల్టేజ్ సమస్య ఉన్న ప్రదేశాలను గుర్తించి ఐదు కోట్ల రూపాయలతో ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. అంబటివలస స్మశానానికి ఆక్రమణలు తొలగించి 24 గంటల లోపల దారి ఇప్పించే ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. రెవిన్యూలో నెలకొన్న రీ సర్వే డేటాను పరిశీలించి పాత వన్ బి ప్రకారం కొత్తగా పాస్ పుస్తకాలు ఇవ్వాలని పలువురు రైతులు విన్నవించగా సమస్య పరిష్కరించాలని రెవెన్యూ అధికారులకు మంత్రి సూచించారు. మండల ప్రజలు మామూలు రోజులలో పరిష్కారం కాని సమస్యలను, ప్రతీ సోమవారం జరిగే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేసి అధికారుల వద్ద నుండి రసీదు పొందినట్లయితే తప్పనిసరిగా సమస్య పరిష్కారానికి అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందని అన్నారు.

## నెల్లిమర్ల నగర పంచాయతీ అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం

- సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే లోకం నాగ మాధవి




**నెల్లిమర్ల,మే 29 (మనసులో మాట)**

నెల్లిమర్ల నియోజకవర్గ ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు, వివిధ శాఖల ద్వారా అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సమస్యల పరిష్కారంపై సమగ్ర సమీక్ష నిర్వహించేందుకు నేడు నెల్లిమర్లలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సమావేశం జరిగింది.
ఈ సమావేశానికి నగర పంచాయతీ పరిధిలోని అన్ని శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, సంబంధిత విభాగాల ప్రతినిధులు హాజరై తమ శాఖలకు సంబంధించిన పనుల పురోగతి, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు.
ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత సమర్థవంతంగా అందేలా అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే లోకం నాగ మాధవి సూచించారు. అభివృద్ధి పనులు, మౌలిక వసతుల కల్పన, పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ, సంక్షేమ పథకాల అమలు, ప్రజా ఫిర్యాదుల పరిష్కారం తదితర అంశాలపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు.

# మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌పై మధు ధ్వజం

**నర్సీపట్నం: మే 29 (మనసులో మాట)**



సృష్టి క్షేత్రం వివాదం మరియు స్పీకర్ అయ్యన్నపాత్రుడిపై చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో, వైఎస్సార్సీపీ మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్‌పై టీడీపీ నాయకుడు ధనిమిరెడ్డి మధు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. నర్సీపట్నంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మధు మాట్లాడుతూ.. విశాఖపట్నంలో ప్రెస్‌మీట్ పెట్టి అయ్యన్నపాత్రుడి క్యారెక్టర్‌పై మాట్లాడే అర్హత ఉమా శంకర్ గణేష్‌కు లేదని మండిపడ్డారు. అయ్యన్నపాత్రుడు ఐదారు సార్లు మంత్రిగా, ఎంపీగా పనిచేసినా ఆయనపై ఎలాంటి అవినీతి మరక లేదని, సొంత నియోజకవర్గంలో తిరగలేకనే విశాఖపట్నం వెళ్లి ప్రెస్‌మీట్లు పెడుతున్నారని ఎద్దేవా చేశారు. గత ఐదేళ్ల వైఎస్సార్సీపీ పాలనలో జగనన్న కాలనీ భూముల కొనుగోళ్లలో ఉమా శంకర్ గణేష్ సుమారు 60 కోట్ల రూపాయలకు పైగా భారీ స్కామ్‌కు పాల్పడ్డారని, ఇందుకు సంబంధించిన ఆధారాలు మరియు వీడియోలు తమ వద్ద ఉన్నాయని మధు ఆరోపించారు. రైతుల దగ్గర దౌర్జన్యంగా తక్కువ ధరలకు భూములు కొని, ప్రభుత్వానికి ఎక్కువ ధరలకు అమ్మి ఆ సొమ్మును విత్‌డ్రా చేసుకున్నారని ధ్వజమెత్తారు.

## విధుల నుండి హెడ్ కానిస్టేబుల్ తాత్కాలికంగా తొలగించాం : ఎస్పీ

- విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే ఉపేక్షించేది లేదు
- విజయనగరం ఎస్పీ ఎ. ఆర్. దామోదర్



**విజయనగరం (మనసులో మాట) జిల్లా ప్రతినిధి, మే 29 :**

పని చేస్తున్న చోట తోటి మహిళా పోలీసు ఉద్యోగులు, అధికారులతో అసభ్యకరంగా ప్రవర్తించడం, ఫోనులో అసభ్యకర సందేశాలను పంపడం, పోలీసు శాఖ ప్రతిష్టకు భంగం కలిగించిన తెర్లాం హెడ్ కానిస్టేబులు ఎం.సురేష్ కుమార్‌ను తాత్కాలికంగా (సస్పెండ్) విధుల నుండి తొలగించినట్లుగా ఎస్పీ ఎ.ఆర్. దామోదర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎం.సురేష్ కుమార్ అనే హెడ్ కానిస్టేబులు గతంలో పోలీస్ కంట్రోల్ రూమ్, జిల్లా పోలీస్ శిక్షణా కేంద్రంలో పనిచేసి ఇటీవల తెర్లాం పోలీస్ స్టేషన్‌కు బదిలీ మీద వెళ్ళాడని తెలిపారు. ఇతను పోలీస్ కంట్రోల్ రూములోను, జిల్లా పోలీస్ శిక్షణా కేంద్రంలోను పని చేసే సమయంలో తోటి మహిళా ఉద్యోగులకు, అధికారులకు ఫోనులో అసభ్యకరమైన సందేశాలు పంపేవాడని, అసభ్యకరంగా ప్రవర్తించేవాడని, డిపిటిసి సిఐ పిలిచి మందలించినా తన ప్రవర్తనను మార్చుకోలేదని తెలిపారు. ఆయన మొదటి భార్య ఉంటుండగా మరో మహిళను పెళ్లి చేసుకొని మోసం చేసాడని తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న తాను ఎం.సురేష్ కుమార్ పై విచారణకు ఆదేశించినట్లు పేర్కొన్నారు. విజయనగరం 2వ పట్టణ సిఐ టి.శ్రీనివాసరావు విచారణ చేపట్టారని తెలిపారు. విచారణలో ప్రస్తుతం తెర్లాం పోలీసు స్టేషనులో హెడ్ కానిస్టేబులుగా పని చేస్తున్న ఎం.సురేష్ కుమార్ పై మోపబడిన ఆరోపణలు నిర్ధారణ కావడంతో ఆయనను విధుల నుండి తాత్కాలికంగా తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో ఉచిత భోజన సౌకర్యాన్ని పరిశీలించిన చీఫ్ పాలసీ ఆఫీసర్ గుల్జర్ నటరాజన్




- అర్జీదారులు ఉచిత భోజన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**పాడేరురూరల్ మే 29 మనసులో మాట**

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (గ్రీవెన్స్ సెల్)కు వచ్చే లబ్ధిదారులు, అర్జీదారుల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఉచిత భోజన సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ ప్రధాన సలహాదారు (చీఫ్ పాలసీ ఆఫీసర్) గుల్జర్ నటరాజన్ సూచించారు.
ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ నిషాంతి.టి ఆధ్వర్యంలో గ్రీవెన్స్‌కు వచ్చే అర్జీదారుల కోసం ఏర్పాటు చేసిన ఉచిత భోజన కేంద్రాన్ని ఆయన శుక్రవారం ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా భోజనశాలను సందర్శించి, లబ్ధిదారులకు అందిస్తున్న ఆహార నాణ్యతను స్వయంగా తనిఖీ చేశారు.
అనంతరం అధికారులతో మాట్లాడుతూ, సుదూర ప్రాంతాల నుంచి సమస్యల పరిష్కారం కోసం వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని, నాణ్యమైన మరియు రుచికరమైన భోజనాన్ని నిరంతరం అందించాలని ఆదేశించారు.
"ప్రభుత్వ సేవల కోసం వచ్చే సామాన్య ప్రజల సంక్షేమమే ప్రాధాన్యం. భోజన సదుపాయాల విషయంలో ఎక్కడా రాజీ పడకూడదు" అని గుల్జర్ నటరాజన్ పేర్కొన్నారు.

# బొబ్బిలిలో ఓటరు జాబితా సవరణకు శ్రీకారం





- **జూన్ 15 నుంచి ఇంటింటి సర్వే,తుది జాబితా సెప్టెంబర్ 22న విడుదల.**
- **ఆర్డీఓ జే.వి.ఎస్.ఎస్ రామ్మోహన్రావు వెల్లడి**

**బొబ్బిలి, మే 29,(మనసులో మాట)**

భారత ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (SIR) ఫేజ్ III పై ఆర్డీఓ జే.వివిఎస్.ఎస్. రామ్మోహన్రావు శుక్రవారం ప్రెస్ మీట్ నిర్వహించారు.బొబ్బిలిలో ఓటరు జాబితా సవరణకు శ్రీకారం ఈ జూన్ 15 నుంచి జూలై 14 ఇంటింటి సర్వే, జూలై 21 ముసాయిదా జాబితా విడుదల, ఆగస్టు 20 వరకు అభ్యంతరాలు స్వీకరణ,తుది జాబితా: సెప్టెంబర్ 22 విడుదల. బి.ఎల్.ఓ.లు ఇంటికి వచ్చి 2 ఫారమ్‌లు ఇస్తారు. ఒకటి ఇచ్చేసి రసీదు తీసుకోవలన్నారు.

ఈ దశలో డాక్యుమెంట్లు అవసరం లేదని.ఇల్లు తాళం వేసి ఉంటే బి.ఎల్.ఓ.లు 3 సార్లు వస్తారని . 18 ఏళ్లు నిండిన వారంతా ఓటరుగా అర్హులని,18 ఏళ్ళు నిండి వారు ఓటరు నమోదు చేసుకోవాలన్నారు.

కొత్త ఓటురు నమోదు కు ఫారం6, ఓటరు తొలగింపుకు ఫారం7,కరెక్షన్ కు ఫారం8 లు ద్వారా అప్లై చేసుకోవాలని. ,ఈ.సి.ఐ.నెట్ లో "బి.ఎల్.ఓ." కు ఫోన్ కాల్ బుక్ చేస్తే 48 గంటల్లో రిప్లై ఇస్తారని తెలిపారు.

ఒక పోలింగ్ స్టేషన్‌లో 1200 మందే ఓటర్లు అని . ఒకే ఫ్యామిలీ ఒకే చోట ఉండేలా చూడాలని, విచారణ లేకుండా పేరు తొలగించరని . బి. ఎల్. ఓ లకు ప్రతి ఒక్కరు సహకరించాలని ఆర్. డి. ఓ. కోరారు. https://voters.eci.gov.in/ లో మీ పేరు చెక్ చేసుకోవచ్చు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో బొబ్బిలి కమిషనర్, ఎంపీడీవో, డిప్యూటీ ఎంపీడీవో మరియు ఎలక్షన్ డీటీ బి.గౌరీ శంకర్ తదితరులు పాల్గొన్నరు.

# అక్రమ మట్టి తవ్వకాలను అడ్డగించిన ఉపాధి వేతన దార్లు







**ఎస్. రాయవరం, మే 29,(మనసులో మాట):**

మండలంలోని గెడ్డపాలెం గ్రామంలో అధికారులు అనుమతి ఇచ్చారంటూ అక్రమంగా మట్టితవ్వతున్న జెసిబితో పాటు ట్రాక్టర్లును స్థానిక ఉపాధికూలీలు అడ్డగించారు. ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం సత్యనారాయణ అధ్వర్యంలో ఉపాధికూలీలు జెసిబిని అడ్డుకున్నారు. ఈసందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూఈనెల 22 నుండి మట్టి తవ్వకునేందుకు కోరు ప్రోలుకు చెందిన బిక్కినశ్రీను, రాజులకు ఇరిగేషన్ అధికారులు అనుమతినిచ్చారన్నారు. మట్టితవ్వకునే ప్రాంతాన్ని ఇరిగేషన్ అధికారులు మార్కింగ్ చేసినప్పటికీ పక్కనే ఉపాధీపనులు చేస్తున్న ప్రాంతంలో అక్రమంగా మట్టితవ్వి 10,15 ట్రాక్టర్లుతో మట్టిని తరలిస్తున్నారన్నారు. అధికారులు అనుమతి ఇచ్చినచోటే మట్టితవ్వుకోవాలంటూ ఉపాధికూలీలుతోకలిసి తవ్వకాలను అడ్డుకున్నామని ఆయన తెలిపారు. కొంతమంది వ్యక్తులు అనధికారికంగా మట్టితవ్వి నిల్వచేసుకుని విక్రయిస్తున్నారని సత్యనారాయణ అరోపించారు.

# హిందూత్వ భావజాల అభివృద్ధికి కృషి చేసిన వీర్ దామోదర్ సావర్కర్

- **కేంద్ర అడిషనల్ ప్రభుత్వ స్టాండింగ్ కౌన్సిల్ బొడ్డేడ రాజుగోపాల్....**
- **అనకాపల్లి గౌరీ గ్రంథాలయం...**



**అనకాపల్లి ప్రతినిధి, మే 29 (మనసులో మాట):**

బ్రిటీష్ పాలనను ఎదిరించడంలో త్యాగధనుడు, గొప్ప దేశభక్తుడు వీర్ వినాయక్ దామోదర్ సావర్కర్ చూపిన ధైర్యసాహసాలు భారతస్వాతంత్రోద్యమంలో యువకులకు స్ఫూర్తినిచ్చాయని కేంద్ర అడిషనల్ ప్రభుత్వ స్టాండింగ్ కౌన్సిల్ బొడ్డేడ రాజుగోపాల్ పేర్కొన్నారు. కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖ మై భారత్ (నెహ్రూ యువ కేంద్రం) ఆధ్వర్యంలో జిల్లాలో ప్రాముఖ్యత గల శ్రీ గౌరీ గ్రంథాలయంలో జరిగిన వీర్ వినాయక్ దామోదర్ సావర్కర్ జయంతి వేడుకలకుముఖ్యఅతిధిగా హాజరైన ఆయన మాట్లాడుతూ 1922లో రత్నగిరి కారాగారంలో ఉన్నప్పుడే ఆయన 'హిందూత్వ' భావజాలాన్ని అభివృద్ధి చేశారని రాజుగోపాల్ స్పష్టంచేశారు. హిందూ జాతీయవాదం ద్వారాభారతీయులందరినీ ఏకం చేయడమే ఆయన ప్రధాన లక్ష్యం కావడంతో భారతీయులందరికీ ఆ భావజాలం మార్గదర్శిగా నిలిచిందన్నారు. హిందూ మహాసభను బలోపేతం చేయడంలో వీర్ వినాయక్ దామోదర్ సావర్కర్ కీలక పాత్ర పోషించారన్నారు. 'వీర' అనే బిరుదు ఆయన చూపిన అసాధారణ ధైర్యానికి గుర్తింపుగా ప్రజలు ఇచ్చిన గౌరవమన్నారు.భారతీయత, జాతీయవాదం, సంఘటిత శక్తిపై ఆయన చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. తన రచనల ద్వారా ఆయన ప్రజల్లోచైతన్యాన్ని నింపారు, స్వేచ్ఛాకాంక్షను రగిలించారన్నారు. అండమాన్ సెల్యులార్ జైలులో అనుభవించిన కఠిన కారాగార శిక్ష ఆయన దేశభక్తికి నిదర్శనమని, సుదీర్ఘ కాలం పాటు జీవిత ఖైదు అనుభవించిన ఏకైక నాయకుడు అని గుర్తు చేశారు. ఇలాంటి గొప్ప మహనీయుని జయంతిని జరుపుకోవడం ద్వారా, ప్రతి ఒక్కరూ దేశభక్తిని పునరుద్ధాటించుకోవాలని కేంద్ర అడిషనల్ ప్రభుత్వ స్టాండింగ్ కౌన్సిల్ బొడ్డేడ రాజుగోపాల్పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి సలహా కమిటీ సభ్యులు కాండ్రేగుల వెంకటరమణ, శ్రీ గౌరీ గ్రంథాలయ మాజీ కార్యదర్శి మళ్ల బాపునాయుడు, శరగడం కిషోర్ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థులకు ఈ సందర్భంగా నిర్వహించిన పలు పోటీలలో మంచి ప్రతిభను కనబరిచిన విద్యార్థులకుసర్టిఫికేట్లును, ప్రోత్సాహాలనుఅందజేశారు

# పెద్ద గొల్లలపాలెంలో ఘనంగా ఎన్టీఆర్ విగ్రహ ఆవిష్కరణ

**యలమంచిలి టౌన్, మే 19, మనసులో మాట,**



మునిసిపాలిటీ పరిధిలోని పెద్ద గొల్లల పాలెం గ్రామంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) జయంతి వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఆరోజు సాయంత్రం పెద్దగొల్లపాలెం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని విగ్రహ దాత నమ్మి రమణ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఈ విగ్రహ ఆవిష్కరణ మహోత్సవానికి ముఖ్య అతిథులుగా మాజీ పార్లమెంట్ సభ్యులు పప్పల చలపతిరావు, యలమంచిలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ హాజరయ్ ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరనచేసి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు ప్రజల గుండెల్లో నందమూరి తారక రామారావు స్థానం శాశ్వతమని, ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు గొర్ల నానాజీ, కార్యదర్శి ఆడారి ఆది మూర్తి, జిల్లా అధికార ప్రతినిధి దాడి రమేష్, దంట్ల వెంకటస్వామి, సురకాసుల రమణ బాబు ,నమ్మి రమణ,చిరంజీవి, టిడిపి కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# వార్తా పత్రికలు చదవడం అలవాటు చేసుకోవాలి

- **గ్రంథాలయాధికారి శ్రీనివాసరావు**

**ఎచ్చెర్ల మే 29 (మనసులో మాట):**



ప్రతిరోజు విద్యార్థులు దినపత్రికలు చదవడం అలవాటు చేసుకోవాలని గ్రంథాలయాధికారి మురపాక శ్రీనివాసరావు అన్నారు. లావేరు గ్రంథాలయంలో మంగళవారం విద్యార్థులతో దిన పత్రికలను ఎలా చదవాలో ఆయన తెలియజేశారు. విద్యార్థులు క్లాసు పుస్తకాలకే పరిమితం కాకుండా ప్రతిరోజు గ్రంథాలయానికి వచ్చి దిన,వార,మాస పత్రికలు చదవడం నేర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సహాయకులు టి.వీరభద్రుడు, విద్యార్థులు పాల్గొన్నారు.

మనసులోమాట
KANCHARLA నిజమే మా ఇజం.. అదే మా ఐర్నలిజం.. సంచలన తెలుగు దిన పత్రిక

# మధురఫలం మామిడి.. ఉత్తరాంధ్ర లో తగ్గుతున్న దిగుబడి

- వేసవిలో ప్రజలు ఆస్వాదించేది మామిడి ప్రథమం
- ఉత్పత్తుల్లో ప్రభుత్వ ప్రోత్సాహకం ఎంతో అవసరం
- ఉత్పత్తుల్లో 40 శాతం ఆంధ్రప్రదేశ్ నుండే
- విశాఖలో సహజ సిద్ధమైన మామిడిపళ్ళ మెగా మేల





**మల్కాపురం మే 29 (మనసులో మాట)**

ఫలాల్లో రారాజు మామిడి ఫలమే అని చెప్పాలి, పోషక విలువలు గల ఈ ఫలం వేసవిలో ఓ వరం. ప్రకృతి ప్రసాదించిన ఈ అమృతాన్ని మితంగా ఆస్వాదిస్తే ఆరోగ్యప రంగా లాభాలెన్నో, అయితే ఆ మామిడిని సాగు చేస్తున్న రైతులను మాత్రం కష్టాలు వెంటాడుతున్నాయి. నీటి ఎద్దడి, మంచు, గాలివానల వల్ల ప్రతీ సంవత్సరం దిగుబడి పడిపోతోంది. కాయ దిగుబడి తగ్గితే గిట్టుబాటు ధరలు పెరగాలి. కానీ. వ్యాపారులు ధరలను నియంత్రిస్తుండటంతో, నష్టాల భారం రైతులకు, అధిక ధరలు ప్రభావం

**విశాఖలో మే 28 నుంచి 3వ మామిడి ఫలాల మేళా.........**

ఆరోగ్యమే మహాభాగ్యం అందరూ ఆరోగ్యంగా జీవించాలనే తలంపుతో గో ఆధారిత ప్రకృతి వ్యవసాయదారుల సంఘం, విశాఖపట్నం మామిడి రైతులు సహజ సిద్ధంగా పండించి ముగ్గించిన వివిధ రకాల జాతుల మామిడి పళ్ళును విశాఖ ప్రజలకు అందించాలని తద్వారా ప్రజలు అందరూ ఆరోగ్యంగా ఉండాలనే తలంపుతో 3వ మామిడి మేళా మామిడి రైతులుతో మే నెల 29,30,31 తేదీలలో ఉదయం 8 నుండి రాత్రి 8 గంటల వరకూ విశాఖపట్నం లో బీచ్ రోడ్, కామత్ హోటల్ ప్రక్కన, లాసన్స్ బే కాలనీ నందు మామిడి పళ్ళు, మామిడి ఉత్పత్తులు ప్రదర్శన, అమ్మకం నిర్వహించనున్నారు.ప్రజలు ఈ అవకాశం సద్వినియోగం చేసుకొని ఉత్తరాంధ్ర జిల్లాల ఆర్గానిక్ మామిడి రైతులకు చేయూతనివ్వాలని నిర్వాహకులు పిలుపునిస్తున్నారు.

కల్పనకు, మార్కెట్ సదుపాయాల కల్పనకు పాలకులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి. నాణ్యతలేని విదేశీ మామిడి రకాలను అధిక ధరలకు కొంటున్న నేపథ్యంలో వాస్తవ పరిస్థితులపై ప్రజలకు అవగాహన కలిగించాలి. అప్పుడే పోషక విలువలు గల మామిడి ఫలాలు అందరికీ అందుతాయి.

# కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధరలు రైతుకు నష్టం

- అలజంగిలో జీవోలు దగ్ధం
- ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి గోపాల్




**బొబ్బిలి, మే29,(మనసులో మాట)**

కేంద్రంలో బిజెపి నేతృత్వంలో ఎన్డీఏ ప్రభుత్వం కనీసం మద్దతు ధర స్వామినాథన్ కమిషన్కు వ్యతిరేకంగా రైతులకు నష్టం చేసే మద్దతు ధరలు ప్రకటించింది ఇది చాలా అన్యాయం అని విజనగరం జిల్లా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి గోపాలు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధానంగా వరికి, గత సంవత్సరం కంటే 72 రూపాయలు పెంచారు రైతులు కు పెట్టుబడులు విపరీతంగా పెరిగే కిట్టుబాటు లేక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్న పరిస్థితి ఉన్నది ఈ పరిస్థితుల్లో కనీసం మద్దతు ధర 50 శాతానికి పెంచకుండా కేవలం ఒకటి నుండి 8 శాతం పెంచి రైతులకు ద్రోహం చేసింది బిజెపి ప్రభుత్వం క్రిమిసంహారక, ఎరువులు మందుల కంపెనీలకు మాత్రం ధరలు 15 నుండి 20 శాతం వరకు పెంచుకోవడానికి అనుమతి ఇచ్చారు. వీటితోపాటు పెట్రోలు డీజిల్ గ్యాస్ రోజు పెంచుతూ ప్రజల ఆర్థిక మూలాలను దెబ్బతీస్తున్నారు

# శ్రామికుల సంక్షేమమే జనసేన ధ్యేయం

**నక్కపల్లి, మే 29 (మనసులో మాట) :**

శ్రామికుల సంక్షేమమే జనసేన పార్టీ ధ్యేయమని మండల జనసేన పార్టీ అధ్యక్షులు వెలగా సుధాకరరావు అన్నారు. పాయకరావుపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్ చార్జ్ గెడ్డం బుజ్జి ఆదేశాల మేరకు శుక్రవారం మండలంలోని చినదొడ్డిగల్లులో ఉపాది పనులు చేస్తున్న కూలీలకు ఆయన చల్లని మజ్జిగ, మామిడి పళ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. గ్రామానికి



ఆనుకుని ఉన్న తిరుపతి రాజు వ్యవసాయ చెరువులో ఉపాది కూలీలు గత మూడు రోజులుగా ఉపాది పనులు చేస్తున్నారు. మండల జనసేన పార్టీ అధ్యక్షుడు వెలగా సుధాకరరావు ఉపాది పనులను పరిశీలించి కూలీలకు పలు సూచనలు చేశారు. కూలీలు తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అలాగే ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నప్పుడు ఉదయాన్నే పనులు ప్రారంభించి వేగంగా ముగించాలని సూచించారు.

# పారా అథ్లెటిక్స్ లో సత్తాచాటిన విజయనగరం క్రీడాకారులు





**విజయనగరం, మే 29 (మనసులో మాట) :**

బెంగళూరులోని కంఠీరవ స్టేడియం వేదికగా ఈనెల 25 నుండి 28 వరకు జరిగిన 8వ ఇండియన్ ఓపెన్ ఇంటర్నేషనల్ పారా అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ 2026 లో జిల్లాకు చెందిన పారా క్రీడాకారులు సత్తా చాటారు. అక్టోబర్ లో జరుగబోయే ఆసియన్ గేమ్స్ కు ఎంపికల కోసం నిర్వహించిన ఈ పోటీల్లో జిల్లాకు చెందిన కిల్లక లలిత (టి 11) 100 మీటర్లు, 200 మీటర్లు పరుగులో గోల్డ్ మెడల్స్, కరణం గౌతమ్ (టి 12) లాంగ్ జంప్ లో సిల్వర్, 100 మీటర్లు పరుగులో బ్రాంజ్ మెడల్ సాధించగా, కొత్తింటి పైడిరాము (ఎఫ్ 51) డిస్కస్ త్రో లో బ్రాంజ్ మెడల్ తో తమ సత్తా నిరూపించుకున్నారు. అంతర్జాతీయ వేదికపై జిల్లా పేరు మారుమోగించిన ఈ ముగ్గురికి పారా స్పోర్ట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కె. దయానంద్ అభినందనలు తెలిపారు. ఆసియన్ గేమ్స్ కు ఎంపిక కావాలని ఆయన ఆకాంక్షించారు.

## ఖరీఫ్ సీజన్ లో కౌలు రైతులు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ధర్నాను జయప్రదం చేయండి



- ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం విజ్ఞప్తి.

**పాలకొండ, మే 29,మనసులోమాట:**

202627 ఖరీఫ్ సీజన్ మరికొద్ది రోజుల్లో ప్రారంభం కాబోతుంది. ప్రభుత్వం మాటలు చెప్తున్నా ఆచరణలో అవి ఎక్కడ కనిపించడం లేదని ఖరీఫ్ సీజన్ సన్నాహక చర్యలు చేపట్టాలని కోరుతూ జూన్ 1వ తేదీన పార్వతీపురం కలెక్టర్ కార్యాలయం వద్ద జరుగు ధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పార్వతీపురం మన్యం జిల్లా కార్యదర్శి బుడితి అప్పల నాయుడు రైతులకు విజ్ఞప్తి చేశారు. పాలకొండ మండలం కొండాపురం గ్రామంలో రైతు సంఘం నాయకులతో కలసి ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం ఎల్ నినో కారణంగా వాతావరణ పరిస్థితులలో సమతుల్యత దెబ్బతిని వ్యవసాయ పంటలకు ఇబ్బందులు ఎదురు కావచ్చు అనే సూచనలు ప్రభుత్వం దృష్టిలో ఉన్నప్పటికీ వ్యవసాయ ప్రణాళిక నేటికీ విడుదల చేయలేదని విత్తనాలు,ఎరువులు,పురుగుమందు ధరలు విపరీతంగా పెంచి రైతులు నడ్డి విరుస్తుందని ఆయన కూటమి ప్రభుత్వ విధానంపై దుయ్యబట్టారు. పెంచిన పెట్రోల్,డీజిల్ ధరలు తగ్గించి ఒరిజినల్ (పన్నులు లేకుండా)ధరలుకు రైతులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు.సాగు నీటి కాలువలు మరమ్మత్తులకు హడావిడి చేసిన ప్రభుత్వం నేటికీ ఎటువంటి పనులు చేపట్టలేదని తుప్పలు డొంకలను పూడికలు తొలగించుటకు క్షేత్రస్థాయిలో గ్రామాల వారి కమిటీల ద్వారా గుర్తించిన పనులను ప్రారంభించి సాగునీటికి ఎటువంటి ఆటంక లేకుండా చూడాలని ఆయన కోరారు.

తోటపల్లి బ్యారేజీ వద్ద పాత కుడి,ఎడమ కాలువల పనిచేయని షెటర్స్,తుప్పు పట్టిన షెటర్స్ బాగు చేయాలని,కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇచ్చి అన్ని రకాల రైతు పథకాల అమలు చేయాలని,మన్యం జిల్లా పరిధిలో సంపద స్వర్ణ వరి విత్తనం రైతుల నాటాలా వద్దా అన్న అంశంపై స్పష్టత కలెక్టర్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు

# పాలకొండ లో వార్డుల విభజన శాస్త్రీయంగా జరగాలి

**పాలకొండ, మే 29,మనసులో మాట:**




పాలకొండ వార్డుల పునర్విభజన భౌగోళిక పరిస్థితులను బట్టి శాస్త్రీయ పద్ధతుల్లో వార్డులు విభజన చేయాలని,గ్రామ సభ ఏర్పాటు చేసి ప్రజల అభిప్రాయాలు తీసుకోవాలని సిపిఎం డిమాండ్ చేసింది.

**పాలకొండ నగర పంచాయతీ**

20 వార్డు ల నుంచి 28 వార్డులకు ముసాయిదా పత్రికా ప్రకటన ద్వారా తెలియజేసి అభ్యంతరాలు కోరారు. సిపిఎం అభ్యంతరాలు తెలియజేసిందని అధికార పార్టీతో పాటు అన్ని పార్టీలు అభ్యంతరాలు తెలియజేశారు. పత్రికల్లో 29వ తేదీ అఖిలపక్ష సమావేశం జరుపుతామని పునః పరిశీలిస్తామని వార్తలు వచ్చాయి. అయినా అఖిలపక్ష సమావేశానికి ఆహ్వానం అధికారికంగా అందలేదని అన్నారు. పాలకొండ నగర పంచాయతీ అధికార యంత్రాంగం చాలా నిర్లక్ష్యంగాఉన్నదనిపిస్తుంది. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఎవరో కొందరు వ్యక్తులకు ఏజెంట్లుగా, మున్సిపాలిటీ అధికార యంత్రం పనిచేస్తున్నట్టు ఆరోపణలు కూడా వస్తున్నాయి! ప్రస్తుతం కూడా అటువంటి ప్రమాదం వస్తుంది. ఇది ఓటర్ ను తీవ్ర గంధరగోళానికి గురిచేస్తుందని, కాబట్టి ఒక వీధి, కాలనీ పూర్తిగా ఒకే వార్డులో ఉండేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు . భౌగోళికంగా ఉన్న ప్రాంతాలన్నీ ఒకే వార్డు లో ఉండే విధంగా శాస్త్రీయ పద్ధతిని అమలు చేయాలని కోరారు.

# తోటపాలెంలో దళితుల సమస్యలు పరిష్కరించండి



- **ఆర్డీఓ వద్ద ఎస్సీ కమిషన్ సభ్యునికి దళితుల వినతి**

**ఎచ్చెర్ల మే 29, (మనసులో మాట):**

ఎచ్చెర్ల మండలం తోటపాలెం గ్రామంలో దళితులు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యలు, శ్మశాన వాటిక ఆక్రమణలపై శుక్రవారం జిల్లా రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీఓ) కార్యాలయం వద్ద ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులు రావాడ సీతారాంని తోటపాలెం ఎస్సీ కాలనీ వాసులు కలిసి వినతిపత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా కాలనీ పెద్దలు మాట్లాడుతూ.. కాలనీలో దాదాపు 80 కుటుంబాలు నివసిస్తున్నాయని, తీవ్రమైన తాగునీటి ఎద్దడి వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, కావున తాగునీటి అవసరాల కోసం వెంటనే ఒక ప్రత్యేక బోరు బావి మంజూరు చేయాలని కోరారు. అలాగే గతంలో నాగావళి నది ఒడ్డున ఉన్న ప్రభుత్వ స్థలంలో అంత్యక్రియలు నిర్వహించుకునే వాళ్లమని, కానీ భూముల రేట్లు పెరగడంతో కబ్జాదారులు ఆ శ్మశాన వాటిక స్థలాన్ని కూడా ఆక్రమించేశారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల ఎవరైనా మరణిస్తే అంత్యక్రియలకు స్థలం లేక నరకయాతన పడుతున్నామని, తమకు శాశ్వత శ్మశాన వాటిక స్థలాన్ని కేటాయించి, అక్కడ రక్షణ గోడ, విశ్రాంతి భవనం నిర్మించేలా చర్యలు తీసుకోవాలని వేడుకున్నారు. దీనిపై జిల్లా కలెక్టర్‌కు "ప్రజా పరిష్కార వేదిక" (పి జి ఆర్ ఎస్) లో పలుమార్లు ఫిర్యాదు చేసినా స్థానిక అధికారులు పట్టించుకోలేదని కమిషన్ దృష్టికి తెచ్చారు. ఈ వినతిపై స్పందించిన ఎస్సీ కమిషన్ సభ్యులు రావాడ సీతారాం మాట్లాడుతూ.. తాగునీటి బోరు, శ్మశాన వాటిక సమస్యల పరిష్కారానికి తక్షణమే ఉన్నతాధికారులతో మాట్లాడి దళితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

# క్రీడలలో గెలుపొందిన జట్టుకు భారీ విరాళం ప్రకటించిన ఎం.వి.ఆర్

- **విజేతలకు ముత్యాల రాజేష్ బాబు చేతుల మీదుగా నగదు పంపిణీ**

**అనకాపల్లి రూరల్, మే 29 (మనసులో మాట):**



ప్రముఖ సంఘ సేవకులు పారిశ్రామికవేత్త బిజెపి నాయకులు ముత్యాల వెంకటేశ్వరరావు (ఎం.వి.ఆర్) తనయుడు చేతుల మీదుగా క్రికెట్ పోటీలలో గెలుపొందిన జట్టుకు 50వేల రూపాయలు భారీ నగకు ప్రోత్సాహం అందించారు. చోడవరం మండలం జుత్తాడ గ్రామంలో పేరొందిన శ్రీ లక్ష్మీ స్వరూప పట్టాలమ్మ పండుగ సందర్భంగా క్రికెట్ పోటీలు భారీ ఎత్తున ఎం.వి.ఆర్ సహకారంతోనిర్వహించారు. గవర్నమెంట్ లో మోదమాంబ జట్టు ప్రథమ స్థానం సాధించింది. టోర్నమెంట్ నిర్వాహకులు అమ్మవారు కమిటీ పెద్దలు గురువారం ఎం.వి.ఆర్ కార్యాలయంలోఎం.వి.ఆర్ తనయుడు రాజేష్బాబును కలిశారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి ముత్యాల రాజేష్ బాబుమాట్లాడుతూ కళాకారులు, క్రీడలు, క్రీడాకారులను,ప్రోత్సహించడంలో ముత్యాల వెంకటేశ్వరరావు (ఎం.వి.ఆర్) ఎప్పుడూ ముందే ఉంటారన్నారు. క్రీడలు అంటే ఎం వి ఆర్ కు మక్కువ అని, ఎం.వి. ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తరచూ క్రీడాభివృద్ధికి, పేద క్రీడాకారులకుఆదుకోవడంలో విశేష కృషి చేస్తున్నట్టు రాజేష్ బాబు వివరించారు.చోడవరం మండలం, జుత్తాడ గ్రామంలో వెలిసిన శ్రీ లక్ష్మి స్వరూప పట్టాలమ్మా అమ్మవారి పండుగ సందర్భంగా నిర్వహించిన జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌కు ఎం.వి.ఆర్ వ్యక్తిగతంగా ప్రకటించిన రూ.50 వేలు (యాభై వేల రూపాయలు) భారీ ప్రథమ బహుమతినిపట్టణంలోనిన ర్సింగరావుపేటలో గల ఎం.వి.ఆర్ ప్రధాన కార్యాలయం నందు జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో, ముత్యాల వెంకటేశ్వరరావు తనయుడు ముత్యాల రాజేష్ తన చేతుల మీదుగా విజేతగా నిలిచిన పెందుర్తి శ్రీ మోదమాంబ జట్టుకు రూ. 50 వేలు నగదు పురస్కారాన్ని అందించి, పండుగ కమిటీ, గవర్నమెంట్నిర్వాహకులకు అభినందనలు తెలియజేశారు.

# ప్రజలకు అందుబాటులో పరిపాలన

- **గ్రామాలకే చేరువవుతున్న జిల్లా పాలన**

**కురుపాం, మే 29 :**



జిల్లా ప్రజల సమస్యలను గ్రామ స్థాయిలోనే తెలుసుకొని త్వరితగతిన పరిష్కరించేందుకు జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందని జిల్లా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకర రెడ్డి తెలిపారు. శుక్రవారం “ఒక రోజు - ఒక నియోజకవర్గం” కార్యక్రమంలో భాగంగా గరుగుబిల్లి మండలం సీతారాంపురం గ్రామంలో పర్యటించి కురుపాం శాసన సభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరితో కలసి ప్రజల నుండి వినతులను స్వీకరించి, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామ ప్రజలు తాగునీటి సౌకర్యాలు, రహదారుల మరమ్మతులు, విద్యుత్ సమస్యలు, పింఛన్లు, భూ వివాదాలు, సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై వినతిపత్రాలు అందజేశారు. ప్రతి సమస్యను శ్రద్ధగా విన్న కలెక్టర్, ప్రభుత్వ విప్ సంబంధిత శాఖల అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా తెలుసుకోవడం ద్వారా వాటి పరిష్కారం మరింత వేగంగా సాధ్యమవుతుందని తెలిపారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు పారదర్శకంగా అందేలా అధికారులు కృషి చేయాలని సూచించారు.అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ గ్రామస్తులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి అభిప్రాయాలు, అవసరాలను తెలుసుకున్న ఆయన సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించకుండా అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి చేరేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఇంత మంచి కార్యక్రమాన్ని తలపెట్టి విజయవంతం చేసినందుకు సీతారామపురం గ్రామ పెద్దలకు, యువతకు, మహిళలకు మరియు ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# 5న ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నూతన కార్యవర్గ ఎన్నిక

**విజయనగరం, మే 29 (మనసులో మాట) :**

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, విజయనగరం జిల్లా శాఖ నూతన కార్యవర్గ ఎన్నిక కోసం వచ్చే నెల (జూన్) 5వ తేదీన సాధారణ సర్వ సభ్య సమావేశం నిర్వహించనున్నట్లు రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కార్యదర్శి కె. సత్యం ఒక ప్రకటనలో తెలిపారు. గత నెల 16న జరిగిన సర్వసభ్య సమావేశంలో నూతన కార్యవర్గ ఎన్నిక వాయిదా పడిన సంగతి తెలిసిందే. మిగిలి ఉన్న ఈ అజెండాను పూర్తి చేసేందుకు, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జూన్ 5న ఉదయం 10:30 గంటలకు జిల్లా కలెక్టర్ ఆడిటోరియంలో ఈ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. జిల్లాలోని రెడ్ క్రాస్ పేట్రన్లు, వైస్ పేట్రన్లు, జీవిత కాల సభ్యులందరూ తమ ఒరిజినల్ ఐడెంటిటీ కార్డులతో ఈ సమావేశానికి సకాలంలో హాజరై, నూతన కమిటీ ఎన్నికను విజయవంతం చేయవలసిందిగా సత్యం కోరారు.

KANCHARLA మనసులో మాట

# మంత్రి లోకేష్ మహిళల రిజర్వేషన్ నిర్ణయం అభినందనీయం

- మహిళా రిజర్వేషన్ లపై లేఖలు ఇచ్చారా..? స్పష్టత ఇవ్వాలని తెలుగు శక్తి డిమాండు
- 24 గంటలలోగా స్పష్టత ఇవ్వాలని తెలుగు శక్తి డిమాండ్
- మహిళలకు 33 శాతం రిజర్వేషన్ల పై తెలుగు శక్తి అధ్యక్షులు బి.వి. రామ్



**విశాఖపట్నం:**

మహిళలకు ప్రాధాన్యత ఇవ్వడంలో దివంగత ముఖ్యమంత్రి తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకుడు స్వర్గీయ నందమూరి తారక రామారావుకి మించిన ఎవరూ లేరని.. తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ అన్నారు. ఇదే విషయమై శుక్రవారం జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద బి.వి.రామ్ మాట్లాడుతూ.. మహిళలకు ఆస్తిలో 50% వాటా హక్కు కల్పించిన ఘనత నందమూరి తారక రామారావుకే దక్కుతుందన్నారు. ఇప్పుడు తాజాగా తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యనిర్వహణ అధ్యక్షుడు నారా లోకేష్ మహిళలకు 33% రిజర్వేషన్లు కల్పించడం ద్వారా తాతకు తగ్గ మనవడుగా గుర్తింపు పొందారు అన్నారు. ఇదే అంశమై తెలుగు శక్తి కూడా హర్షం వ్యక్తం చేస్తూ.. నారా లోకేష్ కు కూడా అభినందనలు తెలియజేస్తోందన్నారు. అయితే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలో ఉండడం వల్ల 33శాతం రిజర్వేషన్స్ పై అనుమానం ఉందన్నారు. కూటమిలో అంతర్భాగమైన జనసేన, భారతీయ జనతా పార్టీ రిజర్వేషన్స్ అంశంపై శానుకూలంగా ఉన్నాయో లేదో తెలియడం లేదన్నారు. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్, భారతీయ జనతా పార్టీ ఆంధ్ర ప్రదేశ్ అధ్యక్షులు పీ.వీ.మాధవ్ లేఖలు ఇచ్చారో లేదో స్పష్టత లేదన్నారు.

# రాజుపేట లో కిషోర్ వికాసం వేసవి సెలవుల శిక్షణా తరగతులు





- ఐసిడిఎస్ సూపర్వైజర్ మీరాబి

**మునగపాక, మే 29, మనసులో మాట**

మునగపాక మండలం, రాజుపేట అంగన్వాడి కేంద్రంలో కిశోర వికాసం వేసవి సెలవులు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా 11 నుండి 18 సంవత్సరాలు లోపు బాలికలు సఖి గ్రూప్ గా, బాలురు యువ గ్రూపులుగా ఏర్పాటు చేసి విద్య మరియు కెరీర్ మార్గ దర్శకత్వం మరియు నైపుణ్యాల అభివృద్ధి గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ మీరాభి, ఎం ఎల్ హెచ్ వి వి నీల, అంగన్వాడీ కార్యకర్త లక్ష్మి ,సహాయకులు, ఆశ కార్యకర్త ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

# నక్కపల్లి పీఏసీఎస్ లో తక్కువ వడ్డీకే రైతులకు రుణాలు

**నక్కపల్లి, మే 29 (మనసులో మాట) :**



మండల కేంద్రంలో గల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లోని రైతులకు తక్కువ వడ్డీకే రుణాలు అందజేస్తున్నట్టు పీఏసీఎస్ చైర్పర్సన్ కొప్పిశెట్టి బుజ్జి అన్నారు. శుక్రవారం సహకార పరపతి సంఘం కార్యాలయంలో బోర్డు డైరక్టర్లతో కలిసి ఆరుగురు రైతులకు వ్యవసాయ భూముల తనఖాపై 23లక్షల 90వేల రుణాల చెక్కులను అందజేశారు. ఈ సంధర్బంగా చైర్ పర్సన్ బుజ్జి మాట్లాడుతూ ప్రైవేటు పెనాన్స్ కంపెనీల అధిక వడ్డీలకు రుణాలను పొంది రైతులు మోసపోవద్దని సూచించారు. వ్యవసాయ సహకార పరపతి సంఘంలోని రైతులకు తక్కువ వడ్డీకే వ్యవసాయ భూమి తనఖాపై రుణాలను అందజేస్తున్నామన్నారు. అలాగే కార్యాలయం చుట్టూ తిరిగే అవసరం లేకుండా తక్కువ కాలవ్యవధిలో రైతులకు రుణాలను అందజేసే విదంగా సిబ్బందికి ఆదేశాలు జారీచేసినట్లు పీఏసీఎస్ చైర్పర్సన్ కొప్పిశెట్టి బుజ్జి తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ సంఘ డైరెక్టర్లు కోసూరి శ్రీను, మనబాల కొండబాబు, సంఘ సీఈఓ కేవీ శ్రీనివాస్, సిబ్బంది ఖాన్, నాగేష్ పలువురు రైతులు పాల్గొన్నారు.

# డీఎస్సీ అక్రమాలపై సీబీఐ దర్యాప్తు చేపట్టాలి






- వైఎస్సార్ సీపీ విద్యార్థి విభాగం నిరసన

**విజయనగరం ( మనసులో మాట) జిల్లా ప్రతినిధి, మే 29 :**

కూటమి ప్రభుత్వం చేపట్టిన డీఎస్సీ 2026 అక్రమాలపై తక్షణమే సీబీఐ విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ జిల్లా వైఎస్సార్ సీపీ విద్యార్థి విభాగం విజయనగరంలోని బాలాజీ కూడలి వద్ద శుక్రవారం 'దగా డీఎస్సీ పై వైఎస్సార్ సీపీ విద్యార్థి పోరు' పేరిట నిరసన కార్యక్రమం నిర్వహించింది. డీఎస్సీ అక్రమాలకు విద్యామంత్రి లోకేశ్ బాధ్యత వహించాలని, ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తూ.. 'లోకేశ్ డౌన్' అంటూ నినాదాలు చేశారు. జిల్లా వైసీపీ విద్యార్థి విభాగం అధ్యక్షుడు కరుమజ్జి సాయి కుమార్, యువజన విభాగం నాయకులు ఈశ్వర్ కౌశిక్ నేతృత్వంలో వివిధ నియోజకవర్గాలకు చెందిన విద్యార్థి విభాగం నాయకులు, డీఎస్సీ అభ్యర్థులు, విద్యార్థులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తూ, వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కరుమజ్జి సాయి మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో డీఎస్సీ అక్రమాలు, కుంభకోణం చోటు చేసుకున్నాయని, దీనివల్ల నిరుద్యోగ యువతకు, డీఎస్సీ మెరిట్ అభ్యర్థులకు అన్యాయం జరిగిందని ఆక్షేపించారు.

# బాజపాలో బారీగా చేరికలు



- బాజపాలో చేరిన సీనియర్ జర్నలిస్ట్ రాపేటి సునీల్ కుమార్

**గాజువాక (మనసులోమాట )మే 29**

విశాఖ జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు పరశురామరాజు సమక్షంలో పార్టీలో చేరిన సీనియర్ జర్నలిస్టు ( విశాఖ భేరి ధినపత్రిక ఎడిటర్) రాపేటి సునీల్ కుమార్. వారికి ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర ఇరవై సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాష్ట్ర మీడియా పేనలిస్ట్ గాజువాక నియోజకవర్గం నాయకులు కరణంరెడ్డి నరసింగరావు ఆహ్వానం మేరకు పార్టీలో చేరారని తెలిపారు. ఈ సందర్భంగా సునీల్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ సుపరిపాలనకు ఆకర్షితులై పార్టీలో చేరానని అన్నారు. రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్, జిల్లా అధ్యక్షులు పరశురామరాజు , గాజువాక ఇంచార్జ్ కేఎన్ఆర్ సూచనల మేరకు పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని చెప్పారు. పార్టీలో చేరిన వారిలో సునీల్ భార్య రాపేటి ఉదయలక్ష్మి, కుమారుడు రాపేటి కీర్తన్ చంద్ర, మరో జర్నలిస్టు యాల్ల అనిల్ కుమార్, సామాజిక కార్యకర్తలు ఆర్ ఎస్. శ్రీకాంత్, ఆర్ ఎస్. దివ్య వాణి, నంబారి సాయి, తదితరులు ఉన్నారు. కేఎన్ఆర్ మాట్లాడుతూ తన ఆహ్వానం మేరకు పార్టీలో చేరిన సునీల్ కుమార్ అనిల్ తదితరులకు అభినందనలు తెలిపారు. కష్టపడి పనిచేసే వారికి బాజపాలో మంచి గుర్తింపు ఉంటుందని అన్నారు.

KANCHARLA మనసులో మాట సంచలన తెలుగు దిన పత్రిక

# జూన్ 1 తేదీన కలెక్టరేట్ వద్ద ధర్నాను విజయవంతం చేయాలి




**రాజాం (మనసులో మాట)**

జూన్ 1 తేదీన విజయనగరం కలెక్టరేట్ వద్ద రైతులతో ధర్నా చేపడుతున్నామని సిపిఐ జిల్లా కార్యదర్శి ఓమ్మి రమణ అన్నారు. శుక్రవారం రాజాం ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జూన్ ఒకటో తేదీ నుండి ఖరీఫ్ సీజన్ ప్రారంభం కాబోతోంది. దుక్కులు దున్ని, విత్తనాలు వేసి కొత్త ఆశలతో సాగుకు సిద్ధమవ్వాల్సిన రైతాంగం నేడు గుండె నిండా ఆవేదనతో, అభద్రతాభావంతో కొట్టుమిట్టాడుతోంది. వర్షాలు సమృద్ధిగా కురుస్తాయో లేదో తెలియని వాతావరణ పరిస్థితులు ఒకవైపు, అస్తవ్యస్తంగా మారిన సాగునీటి రంగా వనరులు మరోవైపు అన్నదాతను భయపెడుతున్నాయి. వీటన్నింటికీ తోడు, గడిచిన రబీ పంటల కొనుగోలులో ప్రభుత్వం ప్రదర్శించిన ఉదాసీనత, పెరుగుతున్న పెట్టుబడి ఖర్చులు వ్యవసాయాన్ని ఒక గుదిబండగా మార్చేశాయి. ఖరీఫ్ ముంగిట నిలిచిన రైతులకు అండగా నిలవాల్సిన అధికార యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండటం తీవ్ర ఆందోళనకరం.

ఖరీఫ్ సీజన్ ప్రారంభానికి ముందే నీటి విడుదల షెడ్యూల్ ప్రకటించినప్పటికీ, క్షేత్రస్థాయిలో పరిస్థితి దారుణంగా ఉంది. ప్రాజెక్టుల కింద ఉన్న కాలువల్లో కనీసం పూడికలు తీయలేదు. తూటికాడ, గుర్రపుడెక్క, ముళ్ల కంపలు విపరీతంగా పెరిగిపోయి కాలువలు కాస్తా అడవులను తలపిస్తున్నాయి. గేట్లు తుప్పు పట్టి దెబ్బతిన్నా పట్టించుకునే నాథుడే లేడు. వందల సంఖ్యలో ఉన్న లిఫ్ట్ ఇరిగేషన్ (ఎత్తిపోతల) పథకాలు మరమ్మతులకు నోచుకోక మూలనపడ్డాయి. ఈ ఏడాది వర్షాభావ పరిస్థితులు తప్పవని వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్నా, ప్రభుత్వ అధికారుల్లో ఎలాంటి ముందస్తు కార్యాచరణ లేకపోవడం అత్యంత బాధాకరం.

# గంగాదేవి పేట లో రక్షిత మంచినీటి సరఫరా పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సుందరపు





**మునగపాక, మే 29, మనసులో మాట**

అనకాపల్లి జిల్లాయలమంచిలి నియోజకవర్గం మునగపాక మండలం మూలపేట పంచాయతీ శివారు గంగాదేవి పేట గ్రామంలో జల జీవన్ మిషన్ లో భాగంగా రూ.40లక్షలతో రక్షిత మంచినీటి సరఫరా పథకం, ఇంటింటి కుళాయలను ఎలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి సంక్షేమాన్ని రాకెట్ వేగంతో ముందుకు తీసుకెళ్లడం జరుగుతుందని, అన్ని గ్రామాల్లోని ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని సరఫరా చేయడానికి రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ సారధ్యంలో ముమ్మరంగా సాగుతుందని అన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ మొల్లేటి కృష్ణవేణి నారాయణరావు, ఎంపిటీసీ సభ్యురాలు కే లక్ష్మి, కూటమి నాయకులు దొడ్డి శ్రీనివాసరావు, ఆడారి ఆనంద సన్యాసినాయుడు, కాంద్రేగుల గాంధీ, ఆడారి జగన్నాథరావు, కాంద్రేగుల నూకప్పారావు, కాంద్రేగుల పరదేశి రావు, కాంద్రేగుల నాగేంద్ర, మండల బిజెపి అధ్యక్షుడు మల్ల కాళేశ్వరరావు, దాడి అప్పలనాయుడు పలువురు నేతలు పాల్గొన్నారు

# నియోజకవర్గ స్థాయి పీజీఆర్ఎస్‌తో ప్రజలకు మరింత చేరువగా పాలన : కలెక్టర్

- **వినతుల పరిశీలన, అక్కడికక్కడే సమస్యల పరిష్కారం**






**విజయనగరం, (మనసులో మాట) జిల్లా ప్రతినిధి, మే 29:**

ప్రజా సమస్యల పరిష్కారంలో వేగం పెంచుతూ, ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత చేరువ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నియోజకవర్గ స్థాయి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్) విశేష ఫలితాలను ఇస్తోందని జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం సంతకవిటి ఎంపిడిఓ కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి పీజీఆర్ఎస్ లో ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతీ సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించే పీజీఆర్ఎస్‌కు, నియోజకవర్గ స్థాయిలో నిర్వహిస్తున్న పీజీఆర్ఎస్‌కు చాలా వ్యత్యాసం ఉందన్నారు. చిన్న చిన్న సమస్యల పరిష్కారం కోసం మారుమూల ప్రాంతాల నుంచి జిల్లా కేంద్రానికి రావడం ప్రజలకు ఇబ్బందికరంగా మారుతుందని ప్రభుత్వం గుర్తించిందన్నారు. ఈ నేపథ్యంలో ప్రజల వద్దకే అధికార యంత్రాంగాన్ని తీసుకెళ్లి, స్థానికంగానే సమస్యలను పరిష్కరించే లక్ష్యంతో ముఖ్యమంత్రి నియోజకవర్గ స్థాయి పీజీఆర్ఎస్‌ను ప్రవేశపెట్టారని తెలిపారు. దీంతో ప్రజలు దూర ప్రాంతాలకు ప్రయాణించాల్సిన అవసరం తగ్గి, సమయం, ఖర్చు ఆదా అవుతోందన్నారు. అనేక వినతులను సంబంధిత శాఖల అధికారులు అక్కడికక్కడే పరిశీలించి పరిష్కరిస్తుండటంతో ప్రజల్లో ప్రభుత్వంపై విశ్వాసం మరింత పెరుగుతోందని పేర్కొన్నారు.

# అక్కిరెడ్డిపాలెం పేద కుటుంబాలకు వెంటనే తాగునీటి కనెక్షన్లు పునరుద్ధరించాలి

- **వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ డిమాండ్**



**గాజువాక (మనసులోమాట )మే 29**

68వ వార్డు అక్కిరెడ్డిపాలెం రైల్వే ట్రాక్ సమీపంలో నివసిస్తున్న పేద కుటుంబాలకు వెంటనే తాగునీటి కనెక్షన్లు పునరుద్ధరించాలని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గాజువాక నియోజకవర్గం సమన్వయకర్త తిప్పల శ్రీనివాస దేవన్ రెడ్డి , రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గుడివాడ లతీష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్కిరెడ్డిపాలెం రైల్వే ట్రాక్ సమీపంలో సుమారు 150 కుటుంబాలు గత 40 సంవత్సరాలుగా నివాసం ఉంటున్నాయని, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని 15 సంవత్సరాల క్రితం అప్పటి కార్పొరేటర్ గుడివాడ అమర్‌నాథ్ గారు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభమైతే స్థలాన్ని ఖాళీ చేస్తామని ఇండెమ్నిటీ బాండ్లు తీసుకుని 45 నీటి కనెక్షన్లు మంజూరు చేశారని, అనంతరం ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి , కార్పొరేటర్ గుడివాడ అనూష హయాంలో మరో 25 నీటి కనెక్షన్లు మంజూరు చేయించారని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం కాకపోయినా, ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా అధికారులు అన్ని నీటి కనెక్షన్లను తొలగించడం ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తుందని అన్నారు.

# కూటమి ప్రభుత్వం హయాంలోనే గ్రామీణ రహదారులకు మహర్దశ

- **ఎలమంచిలి శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్**

**మునగపాక, మే 29, మనసులో మాట**




కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి గ్రామీణ రహదారులకు మహర్దశ పట్టిందని, మారుమూల ప్రాంతాల సైతం అభివృద్ధికి నోచుకున్నాయని ఎలమంచిలి శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ అన్నారు. గంగాదేవి పేటలో మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం నిధుల నుండి ఐదు లక్షల 20వేల రూపాయలతో నూతనంగా ఏర్పాటు చేసిన రోడ్డును ఎమ్మెల్యే సుందరపువిజయకుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఐదు సంవత్సరాలు పాటు ఎన్నో ఇబ్బందులు పడ్డ ప్రజలకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాల్లోనూ సిసి రోడ్లు ఏర్పాటు చేసి ప్రజలకు ప్రయాణ సౌకర్యం సుఖవంతం చేయడం జరిగిందని ఎమ్మెల్యే సుందర్పు విజయకుమార్ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మునగపాక ఎంపీపీ మొల్లేటి కృష్ణవేణి, ఎంపీడీవో ఉషారాణి,ఎంపిటీసీ సభ్యురాలు కే విజయ లక్ష్మి, అనకాపల్లి అవకాలవ సంఘం చైర్మన్ ఆడారి ఆనంద సన్యాసినాయుడు, మండల పార్టీ మాజీ ఉపాధ్యక్షుడు ఆడారి జగన్నాథ రావు, టిడిపి నేత కాంద్రేగుల నాగేంద్ర

# బీపీసీఎల్ బాట్లింగ్ ప్లాంట్ నిర్మాణాన్ని విరామించుకోవాలి

## -వైసీపీ ధర్నా

**గాజువాక (మనసులోమాట )మే 29**

మింది, అక్కిరెడ్డిపాలెం పంచవటి టౌన్‌షిప్ సమీపంలో బీపీసీఎల్ బాట్లింగ్ ప్లాంట్ ఏర్పాటును వెంటనే విరమించుకోవాలి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గాజువాక నియోజకవర్గం సమన్వయకర్త తిప్పల శ్రీనివాస దేవన్ రెడ్డి డిమాండ్ చేశారు. పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గుడివాడ లతీష్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులతో కలిసి బాట్లింగ్ ప్లాంట్ ఏర్పాటుకు ప్రతిపాదించిన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా తిప్పల శ్రీనివాస దేవన్ రెడ్డి మాట్లాడుతూ 68వ వార్డు పరిధిలోని మింది, అక్కిరెడ్డిపాలెం మరియు పంచవటి టౌన్‌షిప్ సమీపంలో పోర్ట్ అథారిటీ భూమిలో ప్రతిపాదించిన బీపీసీఎల్ బాట్లింగ్ ప్లాంట్ ఏర్పాటును స్థానిక ప్రజలు వ్యతిరేకిస్తున్నారని, వేలాది మంది ప్రజలు నివసిస్తున్న ప్రాంతానికి సమీపంలో ప్రమాదకరమైన గ్యాస్ బాట్లింగ్ ప్లాంట్ ఏర్పాటు చేయడం ప్రజల ప్రాణాలకు మరియు పర్యావరణానికి ముప్పుగా మారుతుందని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యం, భద్రత మరియు భవిష్యత్ తరాల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని



ఈ ప్రాజెక్టును పూర్తిగా రద్దు చేయాలని ప్రభుత్వాన్ని మరియు సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు. ప్రజల అభిప్రాయాలకు వ్యతిరేకంగా బీపీసీఎల్ ప్లాంట్ ఏర్పాటుకు అనుమతులు మంజూరు చేసే ప్రయత్నాలు జరిగితే ప్రజలతో కలిసి మరింత ఉధృతంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. గతంలో కార్పొరేటర్ గుడివాడ అనూష మరియు గుడివాడ లతీష్ ఆధ్వర్యంలో అన్ని రాజకీయ పార్టీల జేఏసీ సభ్యులు జిల్లా కలెక్టర్, పోర్ట్ చైర్మన్ మరియు ఆంధ్ర ప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి అధికారులకు వినతిపత్రాలు సమర్పించి తమ అభ్యంతరాలను తెలియజేశారు. స్థానిక ప్రజల ఆందోళనలు మరియు అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకున్న కాలుష్య నియంత్రణ మండలి అప్పట్లో బీపీసీఎల్ ప్రతిపాదనను తిరస్కరించింది. అయితే బీపీసీఎల్ సంస్థ తిరిగి దరఖాస్తు చేసుకోవడంతో కాలుష్య నియంత్రణ మండలి జూమ్ సమావేశాన్ని నిర్వహించింది.

# మానవత్వాన్ని చాటుకున్న కలెక్టర్

**విజయనగరం, మే 29 (మనసులో మాట) :**

విజయనగరం జిల్లా సంతకవిటి మండలం జావాం గ్రామానికి చెందిన దివ్యాంగుడు సూర్యనారాయణ తనకు వికలాంగుల పింఛన్‌ను రూ.6 వేలుగా మంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి మానవత్వాన్ని చాటుతూ ప్రత్యేకంగా స్పందించారు. ఫిర్యాదు దారుడు నేలపై కూర్చొని తన సమస్యను వివరిస్తుండటాన్ని గమనించిన కలెక్టర్, తన కుర్చీని వదిలి ఆయన పక్కనే నేలపై కూర్చొని వినతిని స్వీకరించారు. సూర్యనారాయణ ఎదుర్కొంటున్న ఇబ్బందులు, కుటుంబ పరిస్థితులు, ఆర్థిక సమస్యలను ఎంతో ఓర్పుతో అడిగి తెలుసుకున్నారు. వినతిలోని సాధ్యాసాధ్యాలను సమగ్రంగా పరిశీలించి, నిబంధనల మేరకు ప్రభుత్వానికి సిఫారసు చేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. అధికార పదవికి మించి ఒక మనిషిగా



స్పందించిన కలెక్టర్ వ్యవహారశైలి అక్కడున్న వారందరినీ కదిలించింది. ప్రజల సమస్యలను కేవలం ఫైళ్లుగా కాకుండా, వారి జీవితాలకు సంబంధించిన అంశాలుగా భావించి సానుభూతితో స్పందించడం ప్రభుత్వంపై ప్రజల్లో మరింత విశ్వాసాన్ని పెంపొందిస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు. కలెక్టర్ చూపిన ఈ మానవీయ దృక్పథం ప్రజాసేవలో మానవత్వానికి అద్దం పట్టిందని అందరు ప్రశంసించారు.

# యాంటీ డ్రగ్స్, సైబర్ క్రైమ్ పై ప్రచారం

**కోటవురట్ల (మనసులో మాట)మే29:**

యాంటీ డ్రగ్స్, సైబర్ క్రైమ్, మహిళల భద్రత, దొంగతనాల నివారణపై కోటవురట్ల పోలీసులు ఆటోపై మైక్ తో శుక్రవారం ప్రచారం నిర్వహించారు. ఎస్ఐ విజయ్ కుమార్ మాట్లాడుతూ.. 100 రోజుల యాంటీ డ్రగ్ అవేర్నెస్ కార్యక్రమంలో భాగంగా సభలు సమావేశాలు, ర్యాలీలతో పాటు గ్రామాల్లో ఆటో ద్వారా ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సైబర్ క్రైమ్ పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. అనవసరమైన లింక్స్ క్లిక్ చేయవద్దన్నారు. డిజిటల్ అరెస్టులు చట్టంలో ఎక్కడా లేవన్నారు. డిజిటల్ అరెస్టులు చేసామని బెదిరింపులు వస్తే సమీపంలో గల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలన్నారు.




పెట్టుబడులు పెడితే రెట్టింపు లాభాలు వస్తాయని ఆశ చూపిస్తే మోసపోవద్దని అన్నారు. యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలన్నారు. డ్రగ్స్ కు అలవాటపడితే జీవితం నాశనం అవుతుందన్నారు. డ్రగ్స్ కు అడిక్ట్ అయిన వారిని డీఅడిక్షన్ కేంద్రాలకు పంపిస్తామన్నారు. దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.

# వేసవి వేడిలో పోలీసుల ఆరోగ్య రక్షణకు సమ్మర్ కిట్ల పంపిణీ

**పాడేరు రూరల్ మే 29 మనసులో మాట**

అల్లూరి జిల్లా పోలీస్ కార్యాలయం, పాడేరు వద్ద వేసవి కాలంలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది ఆరోగ్య రక్షణ దృష్ట్యా జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్, ఐపీఎస్ ప్రత్యేక సమ్మర్ కిట్లను పంపిణీ చేశారు.ఈ కిట్లలోఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, వాటర్ బాటిల్స్, హ్యాట్లు, కూలింగ్ గాగుల్స్, హ్యాండ్ గ్లవ్స్‌ను శుక్రవారం అందజేశారు. తీవ్ర ఎండలు, అధిక ఉష్ణోగ్రతల నేపథ్యంలో విధులు నిర్వహించే సిబ్బంది ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ



తీసుకోవాలని ఎస్పీ సూచించారు. విధుల సమయంలో తరచుగా నీరు తాగడం, ఎండలో ఎక్కువసేపు నిలబడకుండా జాగ్రత్తలు పాటించడం, అనారోగ్య సమస్యలు ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బి. అప్పలనాయుడు, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ జి. సంజీవరావు, పాడేరు ఇన్స్పెక్టర్ దీనబంధు పాల్గొన్నారు. పోలీస్ సిబ్బంది ఆరోగ్యం, సంక్షేమానికి జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని ఎస్పీ అమిత్ బర్దార్ తెలిపారు.

# ఎం జె పి లో పారదర్శకంగా జరిపి న మిగుల సీట్లు భర్తీ కౌన్సిలింగ్ ప్రక్రియ



- **కన్వీనర్ ప్రిన్సిపాల్ కేబీపీ రావు నేతృత్వంలో**

**నెల్లిమర్ల, మే 29, మనసులో మాట**

నెల్లిమర్ల పట్టణంలోని మహాత్మా జ్యోతిబా పూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాలలో, మిగిలి ఉన్న సీట్ల భర్తీ ప్రక్రియ శుక్రవారం ప్రశాంతంగా పారదర్శకంగా నిర్వహించారు.

జిల్లా వ్యాప్తంగా ఉన్న ఏడు గురుకుల పాఠశాలల్లో 6వ తరగతి నుంచి 9వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేసేందుకు ఇటీవల ప్రవేశ పరీక్షను నిర్వహించిన విషయం తెలిసిందే. ఆ పరీక్షలో అర్హత సాధించిన విద్యార్థులకు, నిబంధనల ప్రకారం కౌన్సెలింగ్ నిర్వహించి సీట్లను కేటాయించారు. కన్వీనర్ ప్రిన్సిపాల్ కేబీబీ రావు సమక్షంలో విద్యార్థుల ధ్రువపత్రాల పరిశీలన పూర్తి చేసి, వారి ఎంపికలను బట్టి సీట్లను కేటాయించారు. ఈ ప్రక్రియ ఎలాంటి ఆటంకాలు లేకుండా అత్యంత క్రమశిక్షణతో జరిగిందని అధికారులు తెలిపారు. ఈ కౌన్సెలింగ్ ప్రక్రియలో సంబంధిత గురుకుల పాఠశాలల ప్రిన్సిపల్స్ పాల్గొన్నారు. విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కౌన్సెలింగ్ హాల్ వద్ద తగిన ఏర్పాట్లు చేశారు.

ఈ సందర్భంగా కన్వీనర్ డాక్టర్ కేబీబీ రావు మాట్లాడుతూ, గురుకులాల్లో నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, అర్హులైన ప్రతి విద్యార్థికి ఈ అవకాశం కల్పించేందుకు పారదర్శకంగా కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.

## ఎన్నికల అధికారికి బీఎల్ఏ పత్రాలు అందజేసిన వైసీపీ నేతలు



**ఎచ్చెర్ల, మే 29, (మనసులో మాట)**

రాష్ట్రంలో ప్రారంభమవుతున్న ఎస్ ఐ ఆర్ ప్రక్రియను అత్యంత ప్రాముఖ్యంగా తీసుకోవాలని పార్టీ అధ్యక్షులు శ్రీ వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశించిన కారణంగా నియమించిన బూత్ లెవెల్ ఏజెంట్ల జాబితాను ఎచ్చెర్ల నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు & వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త గొర్లె కిరణ్ కుమార్ ఆద్వర్యంలో రణస్థలం తహసీల్దారు కార్యాలయంలో ఎన్నికల అధికారి హేమసుందర్ కి ఎచ్చెర్ల నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బూత్ కమిటీ అధ్యక్షులు మరియు మండల కన్వీనర్లు అందజేసారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బూత్ కమిటీ అధ్యక్షులు మీసాల శ్రీనివాసరావు, నియోజకవర్గ ఎస్ ఐ ఆర్ ప్రతినిధి డోల వెంకటరమణ,లావేరు మండల బూత్ కమిటీ అధ్యక్షులు జగ్గురోతు తవిటి నాయుడు, రాష్ట్ర ఐ టి వింగ్ సంయుక్త కార్యదర్శి అదపాక ఉమాశంకర్,మండల ఎగ్జిక్యూటివ్ మెంబెర్ మహంతి జనార్ధన తదితరులు పాల్గొన్నారు.

## హైడ్రో పవర్ ప్రాజెక్టులతో గిరిజన ఉనికికే ప్రమాదం



- **అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం.**
- **5వ షెడ్యూల్ నిబంధనలను ఉల్లంఘిస్తున్నారని ఆందోళన**
- **గిరిజనులకు నష్టం చేసే జీవోలను రద్దు చేయాలని డిమాండ్**

**హుకుంపేట మే 29 మనసులో మాట**

హుకుంపేట మండలం బూర్జ పంచాయతీ మజ్జివలస గ్రామ పరిధిలో ప్రతిపాదిత హైడ్రో పవర్ ప్రాజెక్టు ప్రాంతాలను అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం

జిల్లా బృందం శుక్రవారం సందర్శించడం జరిగిందని జిల్లా అధ్యక్షుడు మసాడా ఈశ్వరరావు, ప్రధాన కార్యదర్శి హముఖి శేషాద్రి ఆధ్వర్యంలో జరిగిన ఈ పర్యటనలో ప్రాజెక్టు ప్రభావిత గ్రామాల ప్రజల సమస్యలు, ఆందోళనలు తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఏజెన్సీ ప్రాంతాల్లో భారీ హైడ్రో పవర్ ప్రాజెక్టులు చేపట్టడం వల్ల గిరిజనుల జీవన విధానం, అడవులు, పర్యావరణం తీవ్రంగా దెబ్బతింటాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఐదో షెడ్యూల్ ప్రాంతాల్లో గ్రామసభల అనుమతి లేకుండా ప్రాజెక్టులను అమలు చేయడం రాజ్యాంగ విరుద్ధమని పేర్కొన్నారు. గిరిజనుల హక్కులను కాలరాస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందని విమర్శించారు. గిరిజన హక్కుల పరిరక్షణ కోసం తమ సంఘం ఎల్లప్పుడూ పోరాటం కొనసాగిస్తుందని నాయకులు స్పష్టం చేశారు. కార్యక్రమంలో స్థానిక గిరిజన పెద్దలు, యువకులు, సంఘ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ఫ్రైడే ను డ్రైడే గా పాటించాలి

## : కమిషనర్





**విజయనగరం టౌన్, మనసులో మాట, మే 29 :**

ప్రతి ఒక్కరూ ఫ్రైడే ను డ్రైడే గా పాటించాలని కమిషనర్ బాలస్వామి సూచించారు. ఆయన ఆదేశాలతో సచివాలయాల వారీగా సిబ్బంది డ్రై డే రోజున చేపట్టాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. నీటి నిల్వలు లేకుండా తీసుకోవలసిన విధానాలపై వివరించారు. దోమల నియంత్రణకై పరిసరాల తో పాటు కాలువల్లో రసాయినాల పిచకారి చేశారు. చెరువులు, కుంటలు, నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో ఆయిల్ బాల్స్ వెలిసే ప్రక్రియ చేపట్టారు. ఈ సందర్భంగా కమిషనర్ బాలస్వామి మాట్లాడుతూ జూన్ 1వ తేదీ నుండి దోమలపై దండయాత్ర కార్యక్రమం నిర్వహించనున్నామని తెలిపారు. ప్రతిరోజు టెమోఫాస్ట్, బీటిఐ రసాయనాలతో కాలువల్లో పిచకారి చేయిస్తున్నామని అన్నారు.ఎం.ఎల్. ఆయిల్ తో ఆయిల్ బాల్స్ ను నీటి నిల్వ ప్రాంతాలలో విడిచి పెడుతున్నామని తెలిపారు. మిలాథిన్ రసాయనాలతో ఫాగింగ్ చేపడుతున్నామన్నారు. దోమలు నియంత్రణకై ప్రతి శుక్రవారం డ్రైడే గా ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. ఇళ్ల పరిసరాలలో నీటి నిలువలు లేకుండా చూడాలన్నారు. కొబ్బరి చిప్పలు, విరిగిన పెంకులు, ఎయిర్ కూలర్లు, ఫ్రిడ్జ్ అడుగు భాగాలలో నీటి నిల్వలు లేకుండా శుభ్రపరుచుకోవాలి అన్నారు.

**ప్రజా భాగస్వామ్యంతోనే ..**

ప్రజా భాగస్వామ్యంతోనే "ఆపరేషన్ క్లీన్ స్వీప్" విజయవంతం అవుతుందని కమిషనర్ బాలస్వామి అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఆయన ఆదేశాలతో 43వ డివిజన్ ఉడా కాలనీ ఫేజ్ 2 గాంధీ పార్క్ లో పరిశుభ్రతా కార్యక్రమాలను సిబ్బందితో పాటు స్థానికులు చేపట్టారు.

## తెలుగు సినీపరిశ్రమ ఆంధ్రప్రదేశ్ కి తరలి రావాలి

### : భీశెట్టి బాబ్జి



**విశాఖపట్నం మనసులో మాట. మే 29:**

తెలుగు సినీపరిశ్రమ ఆంధ్రప్రదేశ్ కి తరలి రావలసిన అవసరం ఉందని ఉత్తరాంధ్ర, రాయలసీమ, ప్రాంతాల్లో అద్భుతమైన లొకేషన్స్ ఉన్నాయని స్థానికంగా చిత్రికరణలు చేపడితే స్థానిక కళాకారులకు ఉపాధి దొరుకుతుందని ఏపీ లోక్ సత్తా రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి అన్నారు శుక్రవారం అక్కయ్యపాలెం కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ తెలుగు సినీ పరిశ్రమకి దాదాపు 70 శాతం ఆదాయం ఏపీ నుండే వెళ్తుందని రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తగిన చొరవ తీసుకోని అగ్ర హీరోలు, నిర్మాతలు సీనియర్ టెక్నీసియన్లుతో సమావేశమై వారికి కావలసిన రాయతీలు,కల్పించవలసిన మౌలిక సదుపాయాల పై తగిన త్వరగా నిర్ణయం తీసుకోవాలని కోరారు, పౌరాణిక, సాంఘిక రంగస్థల వేదిక అభివృద్ధి కోసం కూడా ప్రభుత్వం తగిన ఆలోచనలు చెయ్యాలని, వృద్ధ కళాకారులకు పింఛన్లు మంజూరు చెయ్యాలని కోరారు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చలనచిత్ర, తెలివిజన్, నాటక రంగం అభివృద్ధి సంస్థను ప్రభుత్వం ఇటీవలె నియమించిందని కూటమి ప్రభుత్వం వచ్చాక ఉగాది, నంది, కందుకూరి పురస్కారాలు మళ్ళీ ఇస్తున్నట్టు కూడా ప్రకటించిందని భీశెట్టి అన్నారు

## బదిలీపై వెళ్ళనున్న నెల్లిమర్ల ఎస్ ఐ బి.గణేష్

- **కొత్త ఎస్ ఐ గా బాధ్యతలు చేపట్టనున్న గోపాలరావు**



**నెల్లిమర్ల, మే 29,( మనసులో మాట)**

నెల్లిమర్ల పోలీస్ స్టేషన్ ఎస్ఐగా బాధ్యతలు నిర్వహిస్తున్న బి. గణేష్ బదిలీ అయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయనను విజయనగరం మహిళా పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేస్తూ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

ఎస్ఐ బి. గణేష్ సుమారు రెండేళ్ల క్రితం నెల్లిమర్ల పోలీస్ స్టేషన్‌కు బాధ్యతలు చేపట్టారు. తన పదవీకాలంలో మండలంలో శాంతిభద్రతల పరిరక్షణలో ఆయన కీలక పాత్ర పోషించారు. స్థానిక సమస్యల పరిష్కారం, నేరాల నియంత్రణలో ఆయన తనదైన శైలిలో సేవలందించారు. ఇప్పుడు ఆయన విజయనగరం మహిళా పోలీస్ స్టేషన్‌కు బదిలీపై వెళ్తున్నారు. గణేష్ స్థానంలో ప్రస్తుతం వీఆర్ లో ఉన్న గోపాలరావును ప్రభుత్వం నెల్లిమర్ల ఎస్ఐగా నియమించింది. బదిలీ ఉత్తర్వులు వెలువడటంతో త్వరలోనే ఆయన నెల్లిమర్ల పోలీస్ స్టేషన్‌లో బాధ్యతలు చేపట్టనున్నారు.

మనసులో మాట
KANCHARLA

# కూటమి పాలనలో స్కామ్ ఆంధ్రప్రదేశ్...

## ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి





**విశాఖపట్నం, మనసులో మాట, మే 29:**

కూటమి ప్రభుత్వ పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం స్కామ్ ఆంధ్రప్రదేశ్ గా మారిపోయిందని ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి విమర్శించారు. వైసీపీ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు వైసీపీ రాష్ట్ర విద్యార్థి విభాగం కార్యనిర్వాహక అధ్యక్షులు ద్రోణంరాజు శ్రీవాత్సవ్ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం నిర్వహించిన మెగా డీఎస్సీ నియామక ప్రక్రియలో జరిగిన అవకతవకలపై సీబీఐ విచారణ జరపాలని, రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారాలోకేష్ ని పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం దాబాగార్డెన్స్, ఎల్ఐసి అంబేద్కర్ విగ్రహం వద్ద రోడ్డుపై బైఠాయించి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వరుదు కళ్యాణి మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో కూటమి ప్రభుత్వం నిర్వహించిన మెగా డీఎస్సీ అతి పెద్ద స్కామ్ గా నిలిచి పోయిందన్నారు. నిరుద్యోగుల భవిష్యత్తును డిఎస్సీ పేరుతో కమిషన్లు తీసుకుని అమ్మేశారని ఆమె ఆరోపించారు. కూటమి ప్రభుత్వం నిర్వహించిన డీఎస్సీపై తక్షణమే సిబిఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. డీఎస్సీలో అక్రమాలు జరగకపోతే సిబిఐ విచారణకు ఎందుకు భయపడుతున్నారని ఆమె ప్రశ్నించారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో అవినీతికి తావులేకుండా ఒక లక్ష 30వేలు ఉద్యోగాలు పారదర్శకంగా ఇచ్చారని గుర్తు చేశారు. కూటమి రెండేళ్ళ పాలనలో 20వేలు ఉద్యోగాలు కూడా ఇవ్వని పరిస్థితి దాపురించిందన్నారు. లోకేష్ నిన్న మహానాడులో బోత్ ఆర్ నాట్ సేమ్ అంటున్నారని, లక్ష ఉద్యోగాలు ఇచ్చిన జగన్మోహన్ రెడ్డి ఎక్కడ, 20వేలు ఉద్యోగాలు ఇచ్చిన లోకేష్ ఘనత ఎక్కడ అని నిలదీశారు. విద్యా శాఖ మంత్రిగా ఉన్న లోకేష్ తక్షణమే డీఎస్సీ లో జరిగిన అవకతవకలకు నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

## జూన్ 1 నుంచి విశాఖ రైల్వే జోన్ : మంత్రి కొండపల్లి శ్రీనివాస్

**విజయనగరం (మనసులో మాట) జిల్లా ప్రతినిధి, మే 29 :**



జూన్ 1 నుంచి విశాఖ రైల్వే జోన్ అమల్లోకి వస్తోందని రాష్ట్ర ఎంఎస్ఎంఈ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం విజయనగరంలోని తన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. విశాఖ రైల్వే జోన్ కోసం అవిశ్రాంత కృషి చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, జోన్ ఇచ్చి ఏపీ ప్రజల చిరకాల కోరిక నెరవేర్చిన ప్రధానమంత్రి నరేంద్రమోడీకి ధన్యవాదాలు తెలిపారు. మహానాడు లాంటి పెద్ద పండగలో భాగస్వామ్యం కావడం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. మహానాడు వేదికగా స్త్రీ శక్తి నినాదంతో అనేక తీర్మానాలు చేయడం, మహిళలకు 33 % రిజర్వేషన్లు, వుమెన్ సేఫ్టీ, వుమెన్ ఎంపవర్మెంట్ అన్నీ టీడీపీలో మహిళా సాధికారితకు నిదర్శనమని చెప్పారు. తెలంగాణ రాజధాని హైదరాబాద్ మైత్రీవనంలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ పట్ల హర్షం వ్యక్తం చేశారు. గరివిడి ఫ్యాక్టరీని ఎవరు టేకోవర్ చేసినా, ఫ్యాక్టరీ కొనసాగించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.

## మృతిచెందిన ఉపాధివేతనదారు కుటుంబీకులను ప్రభుత్వం ఆదుకోవాలి

### : ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పురం అప్పారావు

**గంట్యాడ, మే 29 ( మనసులో మాట):**



గంట్యాడ మండలం పొల్లంకి లో ఇటీవల ఉపాధి పని చేస్తూ, పని ప్రదేశంలో మృతి చెందిన వేతనదారుడు సిరిపూరి సన్యాసిరాజు కుటుంబాన్ని ప్రభుత్వం తక్షణమే ఆదుకుని ఆర్థిక సహాయం అందించాలని, శుక్రవారం గంట్యాడలో ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పురం అప్పారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు గంట్యాడ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఆర్ వి రమణ మూర్తి కు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పురం అప్పారావు మాట్లాడుతూ, ఉపాధి పనిలో మృతి చెందిన సన్యాసిరాజు భార్యకు పింఛన్ మంజూరు చేయాలని, ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయాన్ని అందించాలని కోరారు. కార్యక్రమంలో ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం గంట్యాడ మండల ప్రధాన కార్యదర్శి కాళ్ళ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అనకాపల్లి లో అప్రకటిత విద్యుత్తు కోతలు



- **తీవ్ర ఇబ్బందులు పడుతున్న పట్టణ ప్రజానీకం**
- **టిడిపి ఉమ్మడి విశాఖ జిల్లా మాజీ అధ్యక్షులు దాడి రత్నాకర్**

**అనకాపల్లి ప్రతినిధి, మే 29 (మనసు లో మాట ):**

అనకాపల్లి పట్టణంలో అప్రకటిత విద్యుత్తు కోతలు సరికాదని, నిరంతరం విద్యుత్తు సరఫరా ఉండేటట్టు చూడాలని విద్యుత్తు పర్యవేక్షణ ఇంజనీర్ కి తెలుగు దేశం పార్టీ ఉమ్మడి విశాఖ జిల్లా మాజీ అధ్యక్షులు దాడి రత్నాకర్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రత్నాకర్ మాట్లాడుతూ

అనకాపల్లి పట్టణంలో గత కొన్ని వారాలుగా అప్రకటితంగా విధిస్తున్న విద్యుత్ కోతలు సమంజసం కాదన్నారు. రాష్ట్రంలో సరిపడా విద్యుత్ ప్రజలకు అందించగలుగుతున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టంగా చెప్పినప్పటికీ దానికి భిన్నంగా అనకాపల్లి పట్టణంలో గత 20 రోజులుగా అప్రకటిత విద్యుత్ కోతలను విధిస్తున్నారని రత్నాకర్ మండిపడ్డారు. ఈ విషయమై తెలియజేసినా డివిజన్ 1 ఏఈ, డివిజన్ 2 ఏఈ స్పందించడం లేదని ఆరోపించారు. విద్యుత్ కార్యాలయంలో ప్రజలు అడిగితే స్పందించే అధికారి కూడా కరువయ్యారన్నారు. అర్ధరాత్రి వేళల్లో విద్యుత్ కోతలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు, రోగులు ఉండే చోట ఈ పరిస్థితి మరి ఇబ్బందికరంగా ఉందని, ఉక్కపోత తాళలేక వారు రోడ్లపైకి రావలసిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకువచ్చే విధంగా ఏపీ ఈపీడీసీఎల్ అధికారుల తీరు ఉండడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. అందువల్లే ఏపీ ఈపీడీసీఎల్ సూపరిండెండెంట్ ఇంజనీర్ అధికారి కి స్వయంగా కలిసి చెప్పడం జరిగిందని అన్నారు. రాబోయే రెండు రోజుల్లో విద్యుత్ కోతల సమస్యను పరిష్కరించాలన్నారు. అలాగే లోవోల్టేజ్ సమస్యను వెంటనే పరిష్కరించాలని అన్నారు. అవసరమైన చోట కొత్త ట్రాన్స్ఫార్మర్లను వేయవలసిందిగా కోరడం జరిగిందని దానికి వారు స్థల సమస్యను తమ దృష్టికి తీసుకువచ్చారని ఎక్కడైతే ఎటువంటి సమస్య ఉందో దానిని తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామన్నారు.

## మాజీ సర్పంచ్ మజ్జి రత్నాలమ్మ కన్నుమూత

**హుకుంపేట మే 29 మనసులో మాట**



మండలం లోని బాకూరు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మజ్జి రత్నాలమ్మ గురువారం ఉదయం అనారోగ్యంతో విశాఖపట్నం కేజీహెచ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

ఆమె మృతితో గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి. ప్రజలకు అందించిన సేవలను గ్రామస్థులు స్మరించుకున్నారు.మృతదేహాన్ని స్వగ్రామమైన బాకూరు గొర్రెలకూడ గ్రామానికి తరలించగా, అక్కడే అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు వెల్లడించారు.

మనసులో మాట

## హెల్మెట్ అవగాహన, డ్రంక్ అండ్ డ్రైవ్‌పై ప్రత్యేక కార్యక్రమం



**హుకుంపేట మే 29 మనసులో మాట:** రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించే ఉద్దేశంతో శుక్రవారం హుకుంపేట ఆర్టీవో కార్యాలయం వద్ద ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హుకుంపేట సీఐ ఎస్. విజయ్ కుమార్ మరియు అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ సాయి రమేష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని ప్రజలకు సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కారణంగా జరిగే ప్రమాదాలు, ప్రాణనష్టాల గురించి వివరించి రోడ్డు భద్రతా నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలని కోరారు. ప్రజల ప్రాణ రక్షణ కోసమే ఈ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అధికారులు తెలిపారు.

## ప్రభుత్వ బడిలో చేరండి



**బొబ్బిలి, మే 29,(మనసులో మాట):** బాడంగి మండల కేంద్రంలో విద్యాశాఖధికారి లక్ష్మణదొర పర్యవేక్షణలో క్లస్టర్ హెచ్ఎం దత్తి సత్యన్నారాయణ ఆధ్వర్యంలో తాజా మాజీ సర్పంచ్ కండి రమేష్‌తో పాటు 40 మంది ఉపాధ్యాయులు శుక్రవారం వీధుల్లో ఇంటింటికి వెళ్ళి ప్రవేటు పాఠశాల నుండి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించండని విస్తృత ప్రచారం చేశారు.ఈ సందర్భంగా హెచ్ఎం సత్యన్నారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేట్ పాఠశాలకు దీటుగా అన్ని రకాల వసతులతో నాణ్యమైన విద్య అందిస్తున్నామని ఉచిత పుస్తకాలు,నోట్ బుక్స్,యూనిఫామ్,షూ,ఐడి కార్డ్స్ నాణ్యమైన మధ్యాహ్న భోజనం,8నుండి 10వ తరగతి బాలికలకు,6నుండి 10 వరకు బాలురకు ఉచిత హాస్టల్ సౌకర్యం,విశాలమైన క్రీడా మైదానం,సైన్స్,కంప్యూటర్ లాబ్స్,లైబ్రరీ,ఒకేషనల్ ఎడ్యుకేషన్,స్కౌట్స్ &గైడ్స్,దివ్యాంగులకు సహిత విద్య,జిల్లాలోనే అత్యధిక మార్కులు,ట్రిపుల్ ఐటి సీట్లు సాధించిన పాఠశాలగా గుర్తింపు ఉందని కావున ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలలో చేరాలని కోరారు ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ కండి రమేష్ బాడంగి జడ్పీ పాఠశాల మరియు క్లస్టర్ ఉపాధ్యాయులు ,ఎంఈఓ లక్ష్మణ దొర,హెచ్ఎం సత్యన్నారాయణ పాల్గొన్నారు.

## ప్రతి అర్ధగంట కు వాటర్ బెల్ లేదా విజిల్ తప్పనిసరిగా ఉపయోగించాలి

**బొబ్బిలి, మే 29,(మనసు లో మాట):** ఏం. జి. ఎన్. ఆర్. ఈ. జి. ఎస్. పనులు పర్యవేక్షణ ఆకుల కట్టలో జరుగుచున్న పనులు శుక్రవారం పరిశీలన చేయడం జరిగింది.. పాత చెరువులో 69 మంది డి. వి. పేట లో, ఆకుల కట్ట అప్పలనాయుడు ట్యాంక్ లో 143 మంది పని చేయుచున్నారు. ఎండలు తీవ్రంగా ఉన్నందున పని ప్రదేశం లో ఓ. ఆర్. ఎస్. పాకెట్స్, చలువ పందిరిలు, మట్టి కుండలో నీరు తీసుకొని రావాలని ప్రతి అర్ధ గంటకు వాటర్ బెల్ లేదా విజిల్ వేసి అందరూ వేతన శ్రామికులు ప్రతి




అర్ధ గంటకు నీరు త్రాగాలని సూచించారు.. అదేవిదంగా ప్లాస్టిక్ బాటిల్స్ పూర్తి గ వాడకం తగ్గించాలని సూచించారు.ఏ. పి. ఓ.సాయిరాం తో పాటు, టెకినికల్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఫీల్డ్ అసిస్టెంట్ అప్పన్న దొర మేట్లు పాల్గొన్నారు...

## మహిళలకు 33 శాతం రిజర్వేషన్ చారిత్రాత్మక నిర్ణయం

- తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ ప్రతిపాదనకు
- మహనాడు సంపూర్ణ మద్దతు
- సిఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ లకు టిడిపి రాష్ట్ర కార్యదర్శి కొణతాల రత్నకుమారి ప్రత్యేక కృతజ్ఞతలు



**అనకాపల్లి ప్రతినిధి, మే 29 (మనసు లో మాట ):** మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాలన్న తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి నారా లోకేష్ ప్రతిపాదనకు మహానాడు లో సంపూర్ణ మద్దతు లభించడం చారిత్రాత్మక నిర్ణయమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొణతాల రత్నకుమారి అన్నారు. అనకాపల్లి గవరపాలెం లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో శుక్రవారం తెలుగు మహిళా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రత్నకుమారి మాట్లాడుతూ మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించడం మరో విప్లవాత్మక నిర్ణయమన్నారు. అనాడు స్వర్గీయ ఎన్టీఆర్ మహిళా సాధికారత కు పునాది వేస్తే, తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు,ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆర్థిక స్వావలంబన కల్పించారన్నారు. అలాగే మహిళలకు రిజర్వేషన్ కల్పించే చారిత్రాత్మక నిర్ణయాన్ని టిడిపి జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్రమంత్రి నారా లోకేష్‌ప్రతిపాదించడం గొప్ప నిర్ణయం గా అమె అభివర్ణించారు. ఏదేమైనా మహిళలకు 33 శాతం ప్రాతినిధ్యం కల్పించే విధంగా రిజర్వేషన్ ప్రకటన పట్ల సిఎం చంద్రబాబు, మంత్రి లోకేష్‌లకు రత్నకుమారి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కాగా మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించే విప్లవాత్మక నిర్ణయం పట్ల మహిళలలో సర్వత్రా హర్షాతిరేఖాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ సమావేశంలో అనకాపల్లి మార్కెట్ యార్డు కమిటీ డైరెక్టర్ అమ్మాజీమ్మ, ఈశ్వరమ్మ, లక్ష్మి, మాదవి, రమణి, గిరిజా, వెంకటరత్నం, అధిక సంఖ్యలో మహిళలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి జిల్లా ప్రచార అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాసరావు.




**చీపురుపల్లి, మే 29,(మనసు లో మాట):** రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తిరిగి అధికారంలోకి రావడం ఖాయమని, ఆ దిశగా పార్టీ సోషల్ మీడియా కార్యకర్తలు కీలక పాత్ర పోషించాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రచార అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాసు నాయుడు పిలుపునిచ్చారు. శుక్రవారం చీపురుపల్లిలోని పార్టీ కార్యాలయంలో సోషల్ మీడియా సభ్యులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా చేసేందుకు ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని సూచించారు. గ్రామాల వారీగా ఏర్పాటు చేసిన సోషల్ మీడియా కమిటీలు మరింత చురుకుగా పనిచేయాలని, సభ్యుల ఐడెంటిటీ కార్డుల వెరిఫికేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. వెరిఫికేషన్ పూర్తయిన అనంతరం ప్రతి సభ్యుడికి బీమా సౌకర్యం కల్పించే అవకాశం ఉంటుందని వివరించారు. రాష్ట్ర రాజకీయాల్లో సోషల్ మీడియా ప్రభావం రోజురోజుకు పెరుగుతోందని, పార్టీ సిద్ధాంతాలు, కార్యక్రమాలు, ప్రజా సమస్యలను సమర్ధవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడంలో సోషల్ మీడియా కార్యకర్తలు ముందుండాలని ఆయన పేర్కొన్నారు. అలాగే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో జరిగిన వైఫల్యాలను ప్రజలకు తెలియజేస్తూ, జరుగుతున్న దుష్ప్రచారాన్ని సమర్థవంతంగా తిప్పికొట్టాలని సూచించారు. జిల్లాలో మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ నాయకత్వంలో రానున్న ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించేలా ప్రతి కార్యకర్త సైనికుడిలా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మీసాల వరహాలనాయుడు, నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు బెల్లాన వంశీకృష్ణ, రాష్ట్ర రైతు విభాగం జాయింట్ సెక్రటరీ ధన్నాన జనార్ధన, జిల్లా బీసీ విభాగం ఉపాధ్యక్షులు బెల్లాన త్రినాథరావు, మీసాల రమణ, గవిడి సురేష్, ముల్లు పైడిరాజు, ప్రభాత్ కుమార్, యర్రా శ్యామ్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాఠశాలలను నెట్ జీరో దిశగా తీర్చిదిద్దాలి

- పర్యావరణ పరిరక్షణలో విద్యార్థుల భాగస్వామ్యం పెరగాలి
- జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్



**అనకాపల్లి ప్రతినిధి , మే 29 (మనసు లో మాట ):**

నెట్ జీరో హెల్తీ క్యాంపస్ ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్ట్‌లో భాగంగా జిల్లా ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ యూనిట్ సభ్యులు మరియు హార్ట్‌ఫుల్‌నెస్ వాలంటీర్లతో కలిసి జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ శుక్రవారం సాయంత్రం సమావేశం నిర్వహించారు. కేజీబీవీలు, ఏపీ మోడల్ స్కూల్స్, గిరిజన సంక్షేమ, బీసీ సంక్షేమ మరియు సామాజిక సంక్షేమ పాఠశాలల్లో పర్యావరణ పరిరక్షణ, ఆరోగ్య అవగాహన, హరిత కార్యక్రమాల అమలు పై కార్యాచరణ ప్రణాళికను సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జూన్ 5 ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా అనకాపల్లి జిల్లాతో పాటు రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలల్లో గుంతల తవ్వకం కార్యక్రమాన్ని నిర్వహించి, విస్తృత స్థాయిలో వృక్షారోపణ కార్యక్రమాలకు ప్రభుత్వం శ్రీకారం చుడుతోందని తెలిపారు. జిల్లాలో కొనసాగుతున్న నెట్ జీరో హెల్తీ క్యాంపస్ కార్యక్రమ పురోగతి, ప్రాజెక్ట్ నవీకరణలు మరియు ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా నిర్వహించనున్న ప్రత్యేక కార్యక్రమాలపై సమావేశంలో చర్చించారు. పాఠశాలల కార్యకలాపాల వల్ల ఉత్పత్తి అవుతున్న కార్బన్ ఉద్గారాలను లెక్కించి, వాటిని తగ్గించేందుకు అవసరమైన చర్యలను చేపట్టాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఫారెస్ట్స్ బై హార్ట్‌ఫుల్‌నెస్ ప్రతినిధులు పాఠశాలలను నెట్ జీరో దిశగా తీసుకెళ్లేందుకు రూపొందించిన కార్యాచరణ ప్రణాళికను జిల్లా కలెక్టరు కు సమర్పించారు. జిల్లా యంత్రాంగం, విద్యాశాఖ, స్థానిక సమాజాలు మరియు ఇతర భాగస్వాములతో సమన్వయం చేసుకొని కార్యక్రమాన్ని విజయవంతం గా అమలు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఫారెస్ట్స్ బై హార్ట్‌ఫుల్‌నెస్ ఫౌండేషన్ ప్రతినిధులు విజయ్ కుమార్, శర్వానంద్, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్డు మంజూరు చేయాలని కోరిన బూదరాళ్ల పంచాయితీ ప్రజలు



**కొయ్యూరు, మే 29 (మనసులో మాట):**

అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు మండలం బూదరాళ్ల పంచాయతీ పరిధిలో రహదారి సమస్యను పరిష్కరించాలని కోరుతూ గ్రామస్తులు అధికారులను ఆశ్రయించారు. ముకుడుపల్లి గ్రామం నుండి కొత్రపాడు జంక్షన్ వరకు సుమారు మూడు కిలోమీటర్ల మేర సిసి రోడ్డును మంజూరు చేయాలని కోరుతూ శుక్రవారం పాడేరులో నిర్వహించిన 'స్పందన' కార్యక్రమంలో అధికారులకు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా బూదరాళ్ల పంచాయితీకి చెందిన గరిమండ, పోకలపాలెం గ్రామస్థులు కొర్రా తిరుపతి, గెమ్మెలి దేవదాసు,g గడుతూరి సత్తిబాబు, కొర్రా బుజ్జిబాబు, తాంబెలి నాగేశ్వరరావు, గెమ్మెలి బాబూరావు, మత్యరాజు,నరేష్, చందు,శ్రీను తదితరులు మాట్లాడుతూ... గత కొంతకాలంగా సరైన రహదారి సౌకర్యం లేక తాము తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాకాలంలో ఈ మార్గంలో ప్రయాణం నరకప్రాయంగా మారుతుందని, అత్యవసర సమయాల్లో ఆసుపత్రులకు వెళ్లాలన్నా, విద్యార్థులు పాఠశాలలకు వెళ్లాలన్నా తీవ్ర అవస్థలు పడుతున్నామని పేర్కొన్నారు. ఈ రహదారి నిర్మాణం జరిగితే గరిమండ, ముకుడుపల్లి, చౌడుపల్లి, కొత్రపాడు,కునుకూరు, లూసం తదితర గ్రామాల ప్రజలకు మంచి జరుగుతుందన్నారు. 3 కిలోమీటర్ల మేర సిసి రోడ్డు నిర్మిస్తే ఈ ప్రాంత ప్రజల దశాబ్దాల కల నెరవేరుతుందని, కాబట్టి ఉన్నతాధికారులు స్పందించి తక్షణమే నిధులు మంజూరు చేయాలని వారు కోరినట్లు తెలిపారు.

# అనకాపల్లి లో అప్రకటిత విద్యుత్తు కోతలు

- తీవ్ర ఇబ్బందులు పడుతున్న పట్టణ ప్రజానీకం
- నిరంతరం విద్యుత్తు సరఫరా ఉండేటట్టు చూడాలని టిడిపి ఉమ్మడి విశాఖ జిల్లా మాజీ అధ్యక్షులు దాడి రత్నాకర్ ఆదికారులకు వినతి



**అనకాపల్లి ప్రతినిధి, మే 29 (మనసు లో మాట ):**

అనకాపల్లి పట్టణంలో అప్రకటిత విద్యుత్తు కోతలు సరికాదని, నిరంతరం విద్యుత్తు సరఫరా ఉండేటట్టు చూడాలని విద్యుత్తు పర్యవేక్షణ ఇంజనీర్ కి తెలుగుదేశం పార్టీ ఉమ్మడి విశాఖ జిల్లా మాజీ అధ్యక్షులు దాడి రత్నాకర్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రత్నాకర్ మాట్లాడుతూ....అనకాపల్లి పట్టణంలో గత కొన్ని వారాలుగా అప్రకటితంగా విధిస్తున్న విద్యుత్ కోతలు సమంజసం కాదన్నారు. రాష్ట్రంలో సరిపడా విద్యుత్ ప్రజలకు అందించగలుగుతున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టంగా చెప్పినప్పటికీ దానికి భిన్నంగా అనకాపల్లి పట్టణంలో గత 20 రోజులుగా అప్రకటిత విద్యుత్ కోతలను విధిస్తున్నారని రత్నాకర్ మండిపడ్డారు. ఈ విషయమై తెలియజేసినా డివిజన్ 1 ఏఈ, డివిజన్ 2 ఏఈ స్పందించడం లేదని ఆరోపించారు. విద్యుత్ కార్యాలయంలో ప్రజలు అడిగితే స్పందించే అధికారి కూడా కరువయ్యారన్నారు. అర్ధరాత్రి వేళల్లో విద్యుత్ కోతలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు, రోగులు ఉండే చోట ఈ పరిస్థితి మరి ఇబ్బందికరంగా ఉందని, ఉక్కపోత తాళలేక వారు రోడ్లపైకి రావలసిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకువచ్చే విధంగా ఏపీ ఈపీడీసీఎల్ అధికారుల తీరు ఉండడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. అందువల్లే ఏపీ ఈపీడీసీఎల్ సూపరిండెంటెంట్ ఇంజనీర్ అధికారికి స్వయంగా కలిసి చెప్పడం జరిగిందని అన్నారు. రాబోయే రెండు రోజుల్లో విద్యుత్ కోతల సమస్యను పరిష్కరించాలన్నారు. అలాగే లోవోల్టేజ్ సమస్యను వెంటనే పరిష్కరించాలని అన్నారు. అవసరమైన చోట కొత్త ట్రాన్స్ఫార్మర్లను వేయవలసిందిగా కోరడం జరిగిందని దానికి వారు స్థల సమస్యను తమ దృష్టికి తీసుకువచ్చారని ఎక్కడైతే ఎటువంటి సమస్య ఉందో దానిని తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమం లో కొణతాల భాస్కర్, కర్రీ అప్పాజీ, పొలిమేర నాయుడు, దాడి ఆదినారాయణ,కోరబిల్లి రుద్ర, కోరుబిల్లి పరమేశ్వరరావు,కోటిపల్లి శ్రీను,కొణతాల పరదేశి నాయుడు, పెంటకోట కోదండ పాణి, బుద్ధ శ్రీను, వేగి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# 86వ వార్డులో వర్గపోరుతో నలిగిపోతున్న తెలుగు తమ్ములు: చదరం తులసిరామ్



**గాజువాక (మనసులోమాట )మే 29 :**

86వ వార్డు తెలుగుదేశం పార్టీలో ఒకే సామాజిక కి చెందిన రెండు వర్గాలు చీలిపోవడంతో స్వచ్ఛందంగా పార్టీ కోసం సేవ చేస్తూ పార్టీకి పనిచేస్తున్న తెలుగు తమ్ముళ్లు తీవ్రంగా ఖండిస్తున్నారు, మహానాడు లో జరిగిన బీసీ నాయకుడు చదరం తులసి రామ్ తీవ్రంగా మండిపడ్డారు మేం పార్టీ కోసం పని చేస్తున్నాము, జండా కోసం పనిచేస్తున్నాము, మా రాష్ట్ర అధ్యక్షులు గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాస రావు అడుగుజాడల్లో నడుస్తున్నాము, కానీ వార్డు ఇలా క్రమశిక్షణ తప్పి ఇరు వర్గాల మధ్య మాలాంటి కార్యకర్తలను ఇబ్బంది పెడుతున్న ఘటన చోటు చేసుకోవడం చాలా బాధాకరం, మాలాంటి సామాన్య కార్యకర్తలము జండా ఎక్కడున్నా ఆ గౌరవం మీద మేము వెళ్తామని వెళ్లే హక్కు మాకు ఉందని దాన్ని అడ్డుకొని అవమానించడం చాలా బాధాకరమని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలియజేశారు దీనిపై రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ఎలా స్పందిస్తారో వేచి చూడాలని కార్యకర్తలు నాయకులు ఎదురు చూస్తున్నారు.

# జూన్ 1న అండర్-18 జిల్లా స్థాయి బాలికల జట్ల ఎంపిక

**అచ్యుతాపురం మే 29 మనసులో మాట:**

ఈ సోమవారం ఉదయం 9:30 నిమిషాలకు అనకాపల్లి జిల్లా స్థాయి రగ్బీ పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా గౌరవ అధ్యక్షులు కూండ్రపు వెంకునాయుడు , అధ్యక్షులు డాక్టర్ ఎస్ ఎన్ వి జగదీష్ ఒక ప్రకటన లో తెలిపారు. జూనియర్ కేటగిరికి 2008,2009,2010,2011,2012 సంవత్సరంలో జన్మించిన వారైనా అర్హులు అని అన్నారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు జిల్లా జట్లకు ఎంపిక చేసి పల్నాడు జిల్లా లో జరగబోయే రాష్ట్రస్థాయి రగ్బీ ఛాంపియన్షిప్ లో అనకాపల్లి జిల్లా తరపున ప్రతినిత్యం వ్యవహిస్తారు రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచిన వారి జాతీయస్థాయి పోటీలుకు ఎంపిక అవుతారు అని, జిల్లా రగ్బీ అసోసియేషన్ సెక్రెటరీ కూండ్రపు నాగ వెంకట రావు తెలియజేశారు. వివరాలకు కోచ్ 8886141984. ను సంప్రదించాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆధార్ పత్రం జిరాక్స్ తీసుకొని రావాలని కోచ్ వెంకట్ తెలిపారు.





# అభయ ఆంజనేయస్వామి వార్షికోత్సవ పోస్టర్ విడుదల



**అచ్చుతాపురం మే 29 మనసులో మాట:**

అచ్చుతాపురం మండలం, అచ్చుతాపురం పంచాయతీ ఇందిరమ్మ కాలనీలో వెలసియున్న శ్రీశ్రీశ్రీ అభయాంజనేయ స్వామి మొదటి వార్షికోత్సవ పోస్టర్ని అచ్చుతాపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించిన ఎలమంచి నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ మరియు రాష్ట్ర రహదారులు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు చేతుల మీదుగా ఆవిష్కరించడమైనది ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాజాన రమేష్ కుమార్ మండల పార్టీ అధ్యక్షులు పీ లా తులసీరామ్ ఏఎంసీ డైరెక్టర్ కూని శెట్టి రమణ కాపు కార్పొరేషన్ డైరెక్టర్ మామిడి శివ రాజాన అప్పలనాయుడు దొరబాబు శేషగిరి పాల్గొన్నారు.



# ఎస్.ఐ.ఆర్. పై అప్రమత్తంగా ఉండాలి -- కాంగ్రెస్

**పార్వతీపురం మనసులో మాట జిల్లా ప్రతినిధి మే 29:**

భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన గ్రామ /వార్డు బాట కార్యక్రమం కాంగ్రెస్ పార్టీకి గెలుపు బాట కావాలని కాంగ్రెస్ పార్టీ డిసిసి జిల్లా అధ్యక్షులు వంగల దాలినాయుడు అన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి ఆదేశాల మేరకు జిల్లాలో గ్రామ /వార్డు బాట కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. శుక్రవారం పార్వతీపురం మున్సిపాలిటీలోని 11, 12 వార్డుల్లోని మేదర వీధి, గంటా వీధి, ఇందిరా కాలనీలలో వార్డు బాట కార్యక్రమాన్ని పార్వతీపురం నియోజకవర్గం తాత్కాలిక కోఆర్డినేటర్ బాతా దిలీప్ కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీకి చెందిన జిల్లా కమిటీ వైస్ చైర్మన్ పత్తిక లక్ష్మయ్య, ఎస్సీ సెల్ కోఆర్డినేటర్ కోలాకిరణ్ కుమార్, ఓబీసీ చైర్మన్ సిరిసిపల్లి సాయి శ్రీనివాస్, వైస్ చైర్మన్ బంకురు ప్రకాష్, జిల్లా మహిళా అధ్యక్షురాలు గొట్టాపు రేణుక, పట్టణ మహిళా అధ్యక్షురాలు బసవ సుందర, యువజన అధ్యక్షులు గొర్లి ధనంజయ, కురుపాం నియోజకవర్గ యువజన అధ్యక్షులు పాలక సంపత్ కుమార్, యువజన మహిళ అధ్యక్షురాలు వారణాసి గౌతమి, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు పల్లి చంద్రకళ, పార్వతీపురం నియోజకవర్గం తాత్కాలిక కోఆర్డినేటర్ బాతా దిలీప్ కుమార్, సాలూరు కోఆర్డినేటర్ గేదెల రామకృష్ణ, కురుపాం నియోజకవర్గ కోఆర్డినేటర్ అడ్డాకుల చిన్నారావు, కురుపాం మండల అధ్యక్షులు మీసాల ఫ్రాన్సిస్, గుమ్మలక్ష్మీపురం మండల అధ్యక్షులు కోలక జైరాం, కిసాన్ సెల్ అధ్యక్షులు ముంజేటి అప్పలనాయుడు, వీరఘట్టం మండల అధ్యక్షులు వెన్నెల సురేష్ తదితరులు పాల్గొని వార్డు బాట కార్యక్రమంలో ఇంటింటికీ కరపత్రాలను పంపిణీ చేశారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించి పార్వతీపురాన్ని రక్షించాలని కోరారు. పార్వతీపురం మున్సిపాలిటీ నివేదిస్తున్న సమస్యలన్నింటిని కాంగ్రెస్ పార్టీ ఒక్కటే పరిష్కరించగలదన్నారు. నిస్వార్థమైన యువత, మేధావులు, రిటైర్డ్ అధికారులు రా నన్ను మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున 36 వార్డుల్లో పోటీ చేస్తారన్నారు. వారందరినీ ఆదరించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే పార్వతీపురం మున్సిపాలిటీ ని రాష్ట్రంలో అన్ని మున్సిపాలిటీల కంటే ముందుండేలా అభివృద్ధి చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన గ్రామ/ వార్డు బాట కార్యక్రమంలో భాగంగా ప్రజాసమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి పోరుబాట సాగిస్తామన్నారు. ఈ సందర్భంగా వారు ప్రజలతో మాట్లాడుతూ సమస్యలు చెప్పండి సాధించి తీరుతాం అన్నారు. ఈ సందర్భంగా అక్కడ ప్రజలు గంట వీధిలోని మురుగు కాలువపై పలకలు వేయించాలని కోరారు. కొన్నేళ్లుగా సమస్య పరిష్కరించాలని సంబంధిత అధికారులను, పాలకులను కోరినా ఫలితం లేదని కాంగ్రెస్ పార్టీ నాయకులు దృష్టికి తీసుకువచ్చారు. ఎమ్మెల్యే ఇంట్లో రాబరీ అంటే సమస్య పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి కరపత్రాలను పంపిణీ చేస్తూ పార్వతీపురం మున్సిపాలిటీ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీని ఆదరించాలన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో డిసిసి జిల్లా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో త్వరలో జిల్లాలో జరగనున్న ఎస్ ఐ ఆర్ పై కాంగ్రెస్ శ్రేణులంతా అప్రమత్తం కావాలని డిసిసి జిల్లా అధ్యక్షులు వంగల దాలినాయుడు పిలుపునిచ్చారు. గిరిజన, హరిజన, బడుగు బలహీన వర్గాల మైనార్టీలకు చెందిన కాంగ్రెస్ ఓటు బ్యాంకును కాపాడుకోవాలని అన్నారు. దీనికి బి. ఎల్. ఎ. 2 బాధ్యతలు కీలకమన్నారు. ఈ సందర్భంగా ఎస్ ఐ ఆర్ పై బి ఎల్ ఏ 1, బిఎల్ఎ 2 నియామకంపై శిక్షణను ఇచ్చారు. పార్టీకి చెందిన పలువురు నాయకులు వారి వారి నియోజకవర్గాలు, మండలాలు, పంచాయతీలు, గ్రామాలలో సమస్యలను జిల్లా ఇంటి దృష్టికి తీసుకువచ్చారు. వాటిని అధిగమించేందుకు చర్చించి దిశా నిర్దేశం చేశారు. రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పూర్వ వైభవాన్ని చాటుకునేలా ప్రతి నాయకుడు కార్యకర్త శ్రమించాలని పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి ఆదేశించినట్లు కమిటీకి డిసిసి తెలిపారు. జిల్లాలోని పార్వతీపురం, పాలకొండ, సాలూరు మున్సిపాలిటీలతోపాటు 15 మండలాలలో ఆయా పంచాయతీలలో గ్రామ /వార్డు బాట కార్యక్రమాన్ని చేపట్టి ప్రజల్లోకి కాంగ్రెస్ పార్టీని తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# మోసయ్యపేటలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

**సబ్బవరం, మే 29, మనసులో మాట:**

సబ్బవరం మండలం అర్సకపల్లి పంచాయతీకు చెందిన మొల్లి సింహాచల నవనీత వర్మ (చిన్నారావు) వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున అనకాపల్లి జిల్లా బీసి సెల్ సెక్రెటరీగా నియమితులయ్యారు ఈ సందర్భంగా చిన్నారావు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రస్తుత ఉత్తరాంధ్ర జిల్లాల యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు పెందుర్తి నియోజకవర్గం వైసిపి మాజీ శాసనసభ్యులు ప్రస్తుత పెందుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ అన్నమరెడ్డి అదీప్ రాజు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ మంత్రివర్యులు ఉభయ గోదావరి జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ మరియు ప్రస్తుత చోడవరం నియోజకవర్గ ఇన్చార్జ్ గుడివాడ అమర్నానాద్ అనకాపల్లి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయిన బొడ్డేడ ప్రసాద్ రాష్ట్ర కార్యదర్శి అయిన గండి రవికుమార్ మరియు అనకాపల్లి జిల్లా వైఎస్ఆర్సిపి నాయకులకు, పెందుర్తి నియోజకవర్గ నాయకులకు, సబ్బవరం మండలం నాయకులకు నా హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేసుకుంతనని ఆయన తెలిపారు.



# జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ అవగాహన సదస్సు

- భారీ సంఖ్యలో హాజరైన న్యాయవాదులు, కక్షిదారులు

**నర్సీపట్నం రూరల్, మే 29, ( మనసులో మాట) :** ఉమ్మడి విశాఖజిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నర్సీపట్నం న్యాయస్థానాల సముదాయంలో శుక్రవారం కక్షిదారులకు న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఆర్ సన్యాసినాయుడు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా కక్షిదారులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, సమాధాన సమరోహ 2026 ద్వారా సుప్రీంకోర్టు ఉత్తర్వుల అనుసరించి పెండింగ్ లో ఉన్న కేసులలో దేశవ్యాప్తంగా న్యాయం సమన్యాయం కోసం కార్యక్రమం నిర్వహిస్తున్నారన్నారు. ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో సమాధాన్ సమరోహ ద్వారా సంవత్సరాల తరబడి పెండింగ్ లో ఉన్న కేసులను గుర్తించి వాటిని మధ్యవర్తిగా లోక్ ఆదాలత్ లో పరిష్కారం చేయడం కోసం నోటీసులు పంపించి లోక్ ఆదాలత్ ద్వారా కేసుల నుంచి విముక్తి చేయడమే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ముఖ్య ఉద్దేశం అన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మధ్యవర్తి సేవ నిర్వహిస్తున్నామని, మన జిల్లా పరిధిలో 76 మంది న్యాయవాదులు పనిచేస్తున్నారన్నారు. వివిధ కేసులు పరిష్కారం చేయడంలో సహాయ పడుతున్నారని, చాలా వరకు కేసులు లోక్ అదాలత్ ద్వారా పరిష్కారం






అవుతున్నాయని, ఇరు వర్గాల కక్షిదారులను న్యాయస్తానానికి పిలిపించి వారితో చర్చించి ఇరు వర్గాలకు ఆమోదయోగ్యంగా కేసులు పరిష్కారం అవుతున్నాయన్నారు. ఎవరైనా నిరుపేదలు క్రిమినల్, సివిల్ కేసులలో చిక్కుకొని ఉంటే వారికి ఉచిత న్యాయవాదిని ఏర్పాటు చేస్తామని, అందువల్ల సులభంగా కేసులు పరిష్కారించుకోవొచ్చని తెలిపారు. అదేవిధంగా ఏమైన న్యాయ సలహాలు కావలసిన వారు 15100 కి కాల్ చేసి తెలుసుకోవచ్చు అని తెలిపారు. లేదా లీగల్ సర్వీస్ కమిటి ద్వారా న్యాయం కోసం తెలుసుకోవచ్చని అన్నారు. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాదులు కొన్ని చట్టాల కోసం వివరించారు. ముఖ్యంగా మహిళల పట్ల జరిగే దాడులు, ఫోక్సో చట్టం, బాల్య వివాహలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు ఎస్ శ్రీనివాసు, కె.వి జగదీశ్వర రెడ్డి, ఎస్ నాగేశ్వరరావు, ఆర్ శ్రీనివాసరావు, సిహెచ్ భాస్కరరావు, మహిళా న్యాయవాదులు సిహెచ్ స్వర్ణ గౌరీ మణి, లక్ష్మీ రాంబాబు, పారా లీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎం.వి.ఆర్ వివాహ వార్షికోత్సవ వేడుకలు....



- పేదలకు ఆహారం, పండ్లు, శీతల పానీయాలు పంపిణీ....

**అనకాపల్లి రూరల్, మే 29 (మనసులో మాట):** ప్రముఖ సంఘసేవకులు, పారిశ్రామికవేత్త, బిజెపి నాయకులు ముత్యాల వెంకటేశ్వరరావు (ఎం.వి.ఆర్) వివాహ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం అభిమానులు నిర్వహించారు. ముత్యాల వెంకటేశ్వరరావు సూర్య కుమారి దంపతుల విహవా వార్షికోత్సవ శుభ సందర్భంగా ఎం.వి.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అనకాపల్లి, చోడవరం, పెందుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ గైపురి రాజు ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్యంగా శ్రీ సత్య సాయి బాబా సేవ మందిర్ లో పేదలకు ఆహార వితరణ, పండ్లు, శీతల పానీయాలు అందజేశారు. ఎం.వి.ఆర్ యువసేన సభ్యులు సత్తిమణికంఠ, సాదుపుడి గణేష్, పి సంతోష్, ఎన్ మనోహర్, ఎం రాజు, అభిమానులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ రథాల పంపిణీలో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్




**అచ్చుతాపురం మే 29 మనసులో మాట:** స్వచ్ఛ రథాల పంపిణీ కార్యక్రమంలో విజయ్ కుమార్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని గ్రామాలను శుభ్రంగా ఉంచడం ప్రతి గ్రామంలోనూ చెత్త సేకరణను మెరుగు పరచడం గ్రామాల్లోని ప్రజలకు అవగాహన కల్పించడమే ధ్యేయంగా ఈ స్వచ్ఛ రథాల పంపిణీ కార్యక్రమం జరుగుతుందని, వీటి ద్వారా గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. గత ప్రభుత్వంలో గ్రామాలను సరిగా పట్టించుకోక గ్రామాల అభివృద్ధి మందగించిందని కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి పంచాయతీరాజ్ శాఖ మాత్యులు కొణిదల పవన్ కళ్యాణ్ ఆదేశాలతో కూటమి ప్రభుత్వం స్వచ్ఛ రథాలను ప్రతి గ్రామానికి ఇచ్చి గ్రామాల అభివృద్ధి బాటలో పయనించే విధంగా చర్యలు తీసుకుంటుందని దీన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు .

## 31న మంచాలలో శ్రీ మోదకొండమ్మ పండగ మహోత్సవం



**చీడికాడ, మే28, (మనసులో మాట):** (మనసులో మాట) మండలంలో మంచాల గ్రామంలో ఈనెల 31న శ్రీ మోదకొండమ్మ పండగ మహోత్సవం అతి వైభవంగా జరుగుతుందని గ్రామ పెద్దలు తెలిపారు గ్రామ పెద్దలు శుక్రవారం మాట్లాడుతూ ఈ పండగ తొమ్మిది సంవత్సరాల క్రితం 2017లో నిర్వహించడం జరిగిందన్నారు మరల ఇప్పుడు ఈనెల 31న గ్రామ ప్రజల ఆధ్వర్యంలో ఈ పండగ జరుగుతుందన్నారు పండగ సందర్భంగా ఉదయం నుండి ఆలయంలో అమ్మవారికి పూజలు జరుగుతాయి అన్నారు మధ్యాహ్నం ఆలయం వద్ద కోలాటం చీటీక భజనలు వివిధ వేషాలతో పండగ ప్రారంభం అవుతుంది అన్నారు రాత్రికి పలు సాంస్కృతి కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు గ్రామ పెద్దలు తెలిపారు

# రెవెన్యూ సమస్యలు లేని గ్రామాలే లక్ష్యం



- **రెవెన్యూ పెండింగ్ అంశాలు దసలవారీగా పరిష్కరిస్తా...**
- **జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్.**

**పలాస మే 29 మనసులో మాట:**

రెవెన్యూ సమస్యలు లేని గ్రామాలే లక్ష్యం అని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు.పలాస మండలం రాజగోపాలపురం లో శుక్రవారం పర్యటించారు. గ్రామాల్లో ఉన్న రెవిన్యూ సమస్యలను పూర్తిగా పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన తెలిపారు. 'వన్ విలేజ్ ఫోర్ విజిట్స్' కార్యక్రమంలో భాగంగా గ్రామ ప్రజల సమస్యలను నేరుగా విన్న కలెక్టర్... భూ వివాదాలు, పట్టాదారు సమస్యలు, రెవిన్యూ పెండింగ్ అంశాలను దశలవారీగా పరిష్కరిస్తామని చెప్పారు. మొదటి విడతలో సమస్యల గుర్తింపు, రెండో విడతలో ఫీల్డ్ పరిశీలన, మూడో విడతలో పరిష్కారం, నాలుగో విడతలో కుటుంబ, భూ తగాదాలను పోలీసుల సహకారంతో పరిష్కరిస్తామని వివరించారు. రైతులు, ప్రజలు నుంచి అర్జీలను స్వీకరించారు.

ఈ కార్యక్రమాన్ని శ్రీకాకుళం జిల్లాలో పలాస నియోజకవర్గం నుంచే ప్రారంభించడం ప్రాధాన్యత సంతరించుకుంది. జేసి ఫర్హాన్ అహ్మద్ ఖాన్, డీఆర్వో విశ్వేశ్వరరావు, ఆర్డీవో అప్పలరాజు, రెవెన్యూ అధికారులు, ఏపీటీపీ చైర్మన్ వద్ద బాబురావు, గ్రంథాలయ చైర్మన్ పీర కట్ల విట్టల్. తాసిల్దార్ కళ్యాణ చక్రవర్తి , ఏఎంసీ చైర్మన్ మల్లా కృష్ణారావు,రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# అరకులోయలో గ్యాస్ ఏజెన్సీ గోడౌన్ ఏర్పాటు చేయాలి - సిపిఎం

**అరకులోయ, మే 29 (మనసులో మాట):**






అరకులోయలో గ్యాస్ ఏజెన్సీ గోడౌన్ ఏర్పాటు చేయాలని తహసిల్దార్ కార్యాలయంలో సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కిండంగి రామారావు మాట్లాడుతూ అరకులోయ నియోజకవర్గంలో గ్యాస్ ఏజెన్సీ గోడౌన్లు లేకపోవడంతో అనేకమంది గ్యాస్ వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నార న్నారు. మండలంలో మైదాన ప్రాంతం మాడుగుల గ్యాస్ కనెక్షన్లు సుమారుగా 30 వేలకు పైగా గ్యాస్ కనెక్షన్లు ఉన్నప్పటికీ గ్యాస్ ఏజెన్సీ మాత్రం అరకులోయ లో లేకపోవడం దుర్మార్గమని గ్యాస్ ఏజెన్సీ గోడౌన్లు లేక సకాలంలో గ్యాస్ నానా అవస్థలుపడుతున్నప్పటికీ అధికార పార్టీకి చెందిన అరకులోయ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి సియ్యారి దొన్నుదొర గాని స్థానిక ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం గాని గ్యాస్ కష్టాలు ఎదుర్కొంటున్న వినియోగదారుల గోడు విని నాధుడే లేక పోయారని ఆందోళన వ్యక్తం చేశారు. అరకులోయ మండలానికి చెందిన మారుమూల ప్రాంతం నుండి మండల కేంద్రానికి నానా ప్రజాసపడి గ్యాస్ విడిపిద్దామని వచ్చిన సరే సకాలంలో అందడం లేదని వచ్చిన గ్యాస్ న్యూ గాదారులు కనిపించకుండా బ్లాక్ మార్కెట్లో తరలిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పాడేరు జిల్లా కలెక్టర్ జాయింట్ కలెక్టర్, ఐ టి డి ఏ పి ఓ సంబంధిత అధికారులు స్పందించి తక్షణమే అరకులోయ మండల కేంద్రంలో గ్యాస్ ఏజెన్సీ గోడౌన్లు ఏర్పాటు చేసి వినియోగదారుల సమస్య పరిష్కారం కు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన సుమారు 250 మందిగ్యాస్ వినియోగదారులు పాల్గొన్నారు.

# పేద దళిత కుటుంబానికి నిత్యావసర సరుకులు అందించిన మజ్జి రమేష్




**ఎచ్చర్ల, మే 29. (మనసులో మాట):**

రణస్థలం గ్రామం లో రాష్ట్ర దళిత సంఘము నాయకులు కుప్పిలి సీతప్పడు ఈ మధ్యన అనారోగ్యం తో మరణించారు, ఈ రోజు అయన పెద్ద కర్మ సందర్భంగా ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. అనారోగ్యంతో రణస్థలం ఎంపీటీసీ ప్రతినిధి మరియు ఎచ్చెర్ల నియోజకవర్గం బి సి సెల్ అధ్యక్షులు మజ్జి రమేష్ తన వారితో అనారోగ్యంతో మరణించిన దళిత నాయకుడు కుప్పిలి సీతప్పడు కుటుంబాన్ని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, వారి కుటుంబ సభ్యులకు బియ్యం మరియు నిత్యావసర సరుకులు అందించి, వారి కుటుంబానికి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమం లో వై కా పా, నాయుకులు పసుపురెడ్డి సురేష్, కలివారపు సూర్యనారాయణ, యమాల లక్ష్మణ, కుప్పిలి రామకృష్ణ, కుప్పిలి రమణ, కుప్పిలి దుర్గ, కర్లీ శ్రీరామ్, బొమ్మలాట నీలయ్య సన్నేనా శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# దగా డీఎస్సీకి వ్యతిరేకంగా వైఎస్సార్సీపీ విద్యార్థి

- **అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన వైఎస్సార్సీపీ నాయకులు**

**అనకాపల్లి టౌన్ మే 29 మనసులో మాట:**







నియోజకవర్గంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్సార్సీపీ పార్టీ అధినేత .వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్ పిలుపుతో వైఎస్సార్సీపీ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం శుక్రవారం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి అనకాపల్లి జిల్లా స్టూడెంట్ యూనియన్ అధ్యక్షులు బొడ్డపల్లి హేమంత్ కుమార్ నాయకత్వం వహించారు...అనకాపల్లి పార్టీ కార్యాలయం నుండి రైల్వే స్టేషన్ రోడ్డులో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించి, అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు...తదుపరి రాష్ట్ర ప్రభుత్వ డీఎస్సీ నియామకాలలో జరిగిన అవకతవకలు,నిరుద్యోగ యువతకు జరిగిన అన్యాయంపై తీవ్ర నిరసన వ్యక్తం చేస్తూ దగా డీఎస్సీ"కి వ్యతిరేకంగా ఆందోళన చేపట్టారు ఈ సందర్భంగా వైఎస్సార్సీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువత ఆశలను దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తోందని విమర్శించారు .డీఎస్సీ ప్రక్రియలో పారదర్శకత లేకపోవడం బాధాకరమని,విద్యార్థులు మరియు నిరుద్యోగులకు న్యాయం జరిగే వరకు వైఎస్సార్సీపీ పోరాటం కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడు నియోజకవర్గాల వైఎస్సార్సీపీ విద్యార్థి విభాగం అధ్యక్షులు, మండలం పార్టీ అధ్యక్షులు,వార్డు అధ్యక్షులు,పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలుపెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.